




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 52 | కర్నూలు | ఆదివారం మార్చి 29 2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# ఇక అమరావతి ప్రజారాజధాని

విభజన సమయంలో బస్సులోనుంచి పాలన

9 నెలల కాలంలో సచివాలయం, అసెంబ్లీ నిర్మాణం

భూములు ఇచ్చిన రైతులకు శిరసు వంచి నమస్కారం

అసెంబ్లీలో సిఎం చంద్రబాబు ఉద్వేగ ప్రసంగం

అమరావతి రాజధాని కోసం ఏకగ్రీవ తీర్మానం ఆమోదం



అమరావతి,మార్చి 28(శ్రీచక్ర) : ప్రజా రాజధాని అమరావతి అని.. తీర్మానం ఆమోదం తర్వాత కేంద్రానికి పంపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీ అసెంబ్లీలో రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై చర్చలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇకపై రాజధాని అమరావతికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. శాతవాహనులు అమరావతి నుంచే పాలన సాగించారని గుర్తుచేశారు. ఆ కాలం నాటి అమరావతి విశేషాలను బ్రిటిష్ మ్యూజియంలో భద్రపరిచారని ముఖ్యమంత్రి తెలిపారు. తెలుగువారిని గతంలో 'మదరాసీలు' అని పిలిచేవారని.. టీడీపీ ఆవిర్భావం తర్వాత మదరాసీ అనే ముద్ర పోయిందని చంద్రబాబు గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో ఫ్రంట్ ఏర్పాటు చేసిన పార్టీ టీడీపీ అని ఆయన పేర్కొన్నారు. విభజన సమయంలో సమన్యాయం కోసం తాము కోరినట్లు చంద్రబాబు చెప్పారు. ఆనాడు పార్లమెంట్‌లో జగన్ కనిపించకుండా దాక్కున్నారని విమర్శించారు. విభజన తర్వాత ఏపీలో కార్యాలయాలు లేవని, బస్సులో ఉండి పరిపాలన చేశామని ఆయన వెల్లడించారు. అమరావతిలో అసెంబ్లీ, సచివాలయ భవనాలను కేవలం 9 నెలల్లోనే పూర్తి చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సింగపూర్ సహకారంతో ఆ స్థాయిలో రాజధాని నిర్మాణం కోసం ప్రణాళికలు ఇవ్వాలని కోరామని సీఎం తెలిపారు. 'ముందు దేశం బాగుండాలి.. అలా ఉండాలంటే మన జాతి బాగుండాలి. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలి' అని అన్నారు. తెలుగు వాళ్లకు చెందిన హైదరాబాద్, అమరావతి తొలి రెండుస్థానాల్లో ఉండాలన్నదే తన సంకల్పమని స్పష్టం చేశారు. విజయవాడ-గుంటూరు మధ్య రాజధాని పెట్టాలని 46 శాతం మంది కోరుకున్నట్టు శివరామకృష్ణన్ కమిటీ స్పష్టంగా చెప్పిందన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ వివిధ జాతీయ స్థాయి సంస్థలను రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు.ప్రతిపక్షంలో ఉన్న వ్యక్తి రాజధాని అమరావతికి బేషరతుగా మద్దతు ఇస్తామని చెప్పారని.. కానీ రోజుకో మాట మార్చేసి ఊసరవెల్లి రాజకీయాలు చేశారని సీఎం విమర్శించారు. టెక్నాలజీ అందుబాటులో ఉన్న రోజుల్లోనూ రాజకీయ విన్యాసాలు చేశారన్నారు. వంద ఎకరాలు తీసుకుని భవనాలు కట్టేసి రాజధాని అని చెప్పేయవచ్చని.. కానీ రాష్ట్రానికి ఆర్థిక వనరులు సమకూరేలా ఓ ప్రాంతం ఉండాలని ఆలోచించి నట్లు తెలిపారు. ఈ ప్రాంతం లోని రైతులను సంప్రదించగా 58 రోజుల్లో 34 వేల ఎకరాలను రాజధాని కోసం ఇచ్చేశారన్నారు. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని సీఎం తెలిపారు. రాజధాని పట్ల కుట్రలు చేసిన కొందరు వక్తులు తోటలకు నిప్పు పెట్టారని మండిపడ్డారు. ప్రపంచ బ్యాంకుకు ఈమెయిళ్లు పెట్టారని ఫైర్ అయ్యారు. కానీ పవిత్రమైన మట్టి, నీరుతో ఈ ప్రాంతాన్ని పునీతం చేశామని... అందుకే ఇది శాశ్వతంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## పైళ్లకే పరిమితమైన ప్రాజెక్టులను పట్టాలెక్కించాం: ప్రధాని మోదీ

మార్చి 28(శ్రీచక్ర) : నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో గత ప్రభుత్వాల నిర్లక్ష్యంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 2004 నుంచి 2014 మధ్య కాలంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కేవలం ఫైళ్లకే పరిమితమైందని, అభివృద్ధి పట్ల కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలకు ఉన్న చిత్తశుద్ధి లేమికి ఇది



నిదర్శనమని ఆయన ఆరోపించారు. ఒకప్పుడు కేవలం కాగితాల మీద మాత్రమే ఉన్న జేవార్ ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్.. నేడు క్షేత్రస్థాయిలో వాస్తవ రూపం దాల్చుతోందని ప్రధాని అన్నారు. 2004లో ప్రతిపాదించినప్పటికీ.. పదేళ్ల పాటు కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న ఎస్పీ ప్రభుత్వం దీనిని ముందుకు తీసుకెళ్లడంలో విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఉత్తరప్రదేశ్ పశ్చిమ ప్రాంత అభివృద్ధిని గత పాలకులు అడ్డుకున్నారని ఆరోపించారు. 2014 తర్వాత దేశంలో, 2017 తర్వాత ఉత్తరప్రదేశ్‌లో వచ్చిన మార్పుల వల్ల ఆగిపోయిన ప్రాజెక్టులన్నీ వేగవంతమయ్యాయని మోదీ చెప్పుకొచ్చారు. పర్యావరణ, భూసేకరణ వంటి క్లిష్టమైన సమస్యలను పరిష్కరించి ప్రాజెక్టులను పట్టాలెక్కించినట్లు తెలిపారు. జేవార్ ఎయిర్‌పోర్ట్ కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని, ఇది ఈ ప్రాంతానికి 'లాజిస్టిక్స్ గేట్‌వే'గా మారుతుందని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్షలాది మంది యువతకు ఉపాధి లభించడమే కాకుండా, పశ్చిమ యూపీ పారిశ్రామిక హబ్‌గా మారుతుందని స్పష్టం చేశారు.'పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదు?' అని ప్రధాని ప్రతిపక్షాలను మోదీ ప్రశ్నించారు.

## జగన్‌కు అధికార యావ తప్ప మరోటి లేదు

నమ్మిన సిద్ధాంతం కోసం చంద్రబాబు ఆరాటం

అమరావతి కోసం రాత్రింబవళ్లు కష్టపడ్డ బాబు

ఉమ్మడి ఏపిలోనూ మొక్కవోని ధైర్యంతో పని

అసెంబ్లీలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్



అమరావతి,మార్చి 28 (శ్రీచక్ర) :వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాటలు మోసం, కుట్ర, నయవంచనకు ప్రతిరూపంగా కనిపిస్తున్నాయని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. జగన్‌కు అధికారం తప్ప ప్రజల ఆకాంక్షలు కనిపించవంటూ మండిపడ్డారు. తెలుగుజాతికి చరిత్రలో ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. రాష్ట్ర విభజన జరుగుతున్న సమయంలో తమలాంటి వారు ఆ సభలో ఉన్నారని, తెలుగుజాతి బాగుండాలని చంద్రబాబు పడిన తపన తాము చూశామని చెప్పుకొచ్చారు. చంద్రబాబు ఎప్పుడూ నిబ్బరం కోల్పోలేదని తెలిపారు. సీఎంగా ఉండి కూడా బస్సులో పడుకున్నారు. ఈ కార్యాలయాన్ని సీఎం కార్యాలయంగా చేసుకుని పని చేశారు. 53 సంవత్సరాలు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న వ్యక్తి చంద్రబాబు. అవతల వైపు ఎంతమంది మారినా.. ఇటువైపు చంద్రబాబు ఒక్కరే నిలబడ్డారు. రాష్ట్రం కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. 1995-2004 మధ్య చంద్రబాబు తెచ్చిన 63 ప్రాజెక్టుల్లో.. 2004 తర్వాత వైఎస్ 62 ప్రాజెక్టులను కొనసాగించారు.

## అమరావతి రాజధానిపై చట్టబద్ధ బిల్లు

ఇది చారిత్రక సన్నివేశం అన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ఈ సమావేశానికి ఎంతో ప్రాధాన్యం ఉందని వ్యాఖ్య



అమరావతి,మార్చి 28(శ్రీచక్ర) :ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం శనివారం ఉదయం ప్రారంభమైంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లును ప్రవేశపెట్టారు. ఉదయం సరిగ్గా 11 గంటల 11 నిమిషాలకు శాసన సభలో ఈ బిల్లును సీఎం ప్రవేశపెట్టడంతో తీర్మానంపై చర్చ మొదలైంది. తీర్మానంపై 20 మందికి పైగా సభ్యులు మాట్లాడారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఈ చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ.. ఈ శాసనసభ సమావేశానికి ఎంతో ప్రాముఖ్యం ఉందన్నారు. రాష్ట్ర ప్రగతికి ఎదురయ్యే సవాళ్లను అధిగమించే యజ్ఞం ఈ సమావేశంతో మొదలవుతోందని స్పీకర్ అన్నారు. 2014లో నడిసంద్రంలో చుక్కాని లేని నావలా ఆంధ్రప్రదేశ్ ఉందని.. చంద్రబాబుకు రాష్ట్రాన్ని ప్రజలు అప్పగించారని తెలిపారు. చంద్రబాబు ప్రగతి బాటలో నడిపించాలని ప్రణాళికలు రూపొందించారన్నారు. అందరి సంప్రదింపులతో అమరావతిని రాజధానిగా ఖరారు చేశారని అన్నారు. ఈ ప్రాంతంలోని రైతులు తమ ప్రాణప్రదమైన భూములను రాజధాని కోసం విరాళంగా ఇచ్చారని తెలిపారు. అన్నదాతల అండతోనే రాజధానికి భూమి లభించిందని... అమరావతి రాజధాని పనులు వేగంగా ముందుకు సాగాయని స్పీకర్ తెలిపారు. 2019లో అమరావతికి అడ్డంకులు ఎదురయ్యాయన్నారు స్పీకర్. మూడు రాజధానుల పేరిట తప్పుడు నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడు పాత నిర్ణయాలు కొనసాగించాలనే సూత్రానికి విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. చేతికి కొబ్బరికాయ చిక్కినట్లు ప్రవర్తించి, అప్రజాస్వామిక విధానాలతో రాష్ట్రం 50 ఏళ్లు వెనక్కు వెళ్లిందని వ్యాఖ్యానించారు. పాలకులు కూడా విధ్వంసానికి పాల్పడవచ్చని ఈ సంఘటనలు నిరూపించాయని స్పీకర్ వెల్లడించారు. ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా అమరావతిని శాశ్వత రాజధానిగా చేస్తున్నారని స్పీకర్ పేర్కొన్నారు.

## అమరావతిని అవమానించిన ఘనుడు జగన్

రాజధాని మహిళా రైతులపై కేసులు

ఆనాటి పాపాలను ఇంకా ఎలా మరచిపోగలం

అమరావతి రైతుల సుదీర్ఘ పోరాటం మరువలేనిది

అసెంబ్లీలో హోంమంత్రి అనిత ఆవేదన



అమరావతి,మార్చి 28 (శ్రీచక్ర) అమరావతి శాతకర్ణి పాలనలో మహిళలకు ఎంతో గౌరవం దక్కిందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. శాసనసభలో హోంమంత్రి మాట్లాడుతూ... అమరావతిని వైసీపీ వారు 'వేశ్యల రాజధాని' అని అవమానకరంగా వ్యాఖ్యానించడం ఎంతో బాధించిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయానికి వ్యతిరేకంగా అమరావతి రైతులు 1631 రోజుల పాటు పోరాడారని తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఇది అత్యంత సుదీర్ఘ కాలం జరిగిన పోరాటం అని వివరించారు. ఈ ఉద్యమంలో చంటి బిడ్డలను ఎత్తుకుని, గర్భిణిలు, వృద్ధ మహిళలు కూడా రోడ్డుపైకి వచ్చి పోరాడారని హోంమంత్రి గుర్తు చేశారు. ఆనాటి రైతులు చేసిన ఆ మహా పోరాటాన్ని కొనసాగించేలా ఈనాటి అసెంబ్లీ తీర్మానం ఉంటుందని అనిత అన్నారు. అమరావతిని కాపాడుకున్న ఈ చరిత్ర భావితరాలకు తెలియాలన్నారు. ఉద్యమ సమయంలో మహిళలపై పోలీసులు దాడి చేశారని, వారిని కొట్టారని, జుట్టు పట్టుకుని లాక్కెళ్లారని, బూటుకాళ్లతో తన్నారని హోంమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు అనుమతితో పాదయాత్ర చేస్తున్నప్పటికీ పోలీసులు అడ్డుకుని ఇబ్బందులు పెట్టారని తెలిపారు. మహిళలు కట్టుకున్న చీరలపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారని అనిత ఆరోపించారు. మహిళల పోరాటానికి మద్దతు ఇచ్చిన వారి ఆర్థిక మూలాలను దెబ్బతీశారని హోంమంత్రి మండిపడ్డారు. రైతులు పాదయాత్రలో భోజనం చేసే సమయంలో టెంట్లు కూల్చివేశారన్నారు. దీంతో మట్టిలో, రోడ్లపై కూర్చుని రైతులు అన్నం తినాల్సిన దారుణ పరిస్థితులు సృష్టించారని విమర్శించారు.

## ఆంధ్రప్రదేశ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని..అది అమరావతి

గతంలో మూడు రాజధానుల పేరిట వైసిపి నాటకాలు

భూములు ఇచ్చిన రైతులను కేసులో హింసించారు

బలమైన నాయకుడు చంద్రబాబు వల్లనే అభివృద్ధి సాధ్యం

అందుకే కూటమి కట్టి ఎన్నికల్లో పోటీ చేశాం

అసెంబ్లీలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ



అమరావతి,మార్చి 28(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని ఉందని, అది అమరావతి మాత్రమేనని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. చంద్రబాబు లాంటి వ్యక్తి చేతిలో ఏపీ ఉంటేనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజధాని కోసం రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. వైసీపీ పాలనలో అమరావతిపై కక్ష కట్టారని, మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండాపో యిందన్నారు. రాజధాని కోసం భూములి చ్చిన రైతులను హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతిపై చర్చలో శనివారం పవన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు.. ఏపీ వేరు అనే భావన మాకెప్పుడూ లేదు. తెలుగునేల అనేదొక్కటే మా భావన. రాష్ట్ర విభజనలో కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరిం చలేదు. రాజధాని లేని రాష్ట్రంగా మనం ఇంకా కొట్టుకుంటూ నే ఉన్నాం. ఏపీ నేలపై ప్రేమతోనే ఎలాంటి షరతులు లేకుండా టీడీపీతో కలిశాం. రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే కూటమిగా ఏర్పడ్డాం. వైసీపీ హయాంలో ఎక్కడ చూసినా అరాచకమే. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే మహిళలు భయపడే వారు. ప్రశ్నించిన అందరిపైనా దాడులు చేశారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని విభజిం చేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించ లేదని అన్నారు. రాష్ట్రం ఏర్పడే నాటికి సరైన కార్యాలయాలు లేవని, చంద్రబాబు బలమైన ఆశావాది కాబట్టి.. కార్యాలయాలు లేకపోయినా టెంట్ వేసుకొనైనా పని చేద్దామని ఆశించారన్నారు. రాష్ట్రం ఏర్పడి ఇన్నేళ్లయినా.. ఇప్పటికీ రాజధాని కోసం కొట్టుకుంటున్నాం. ఇప్పటికీ రాజధాని, సరైన హైకోర్టు లేదని తలచుకుంటే బాధేస్తోంది. అభివృద్ధికి రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. రాజధాని కోసం మెజార్టీ రైతులు ఇష్టపూర్వకంగానే భూములు ఇచ్చారు. ఎలాంటి గొడవలు లేకుండా 33వేల ఎకరాలు రాజధాని కోసం సేకరించారు. 2019లో ప్రభుత్వం మారాక.. అమరావతిపై కక్ష కట్టారు. అమరావతి రైతులకు మద్దతుగా నేను వెళ్తే.. ముళ్ల కంచెలు వేశారు. వైకాపా హయాంలో శాసనసభ్యులకే రక్షణ లేకపోతే.. రైతులకు ఎలా ంతులను వైకాపా హయాంలో హింసించారు.

## కేంద్రానికి అమరావతి తీర్మానం

ఏకగ్రీవ తీర్మానాన్ని పంపిన ప్రభుత్వం

అమరావతి,మార్చి 28(శ్రీచక్ర) రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆమోదించిన ఏకగ్రీవ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి పంపించింది. కేంద్ర హోం శాఖ మంత్రి, రాజ్యసభ చైర్మన్, లోక్‌సభ స్పీకర్‌కు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీర్మానాన్ని పంపించారు. అలాగే కేంద్ర హోం శాఖ కార్యదర్శి, ఏపీ చీఫ్ సెక్రటరీకి తీర్మానం కాపీని అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పంపారు. ఈ తీర్మానాన్ని మెయిల్ ద్వారా పంపడంతో పాటు, నేరుగా ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి అధికారి ద్వారా ఢిల్లీకి పంపించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# సంపాదకీయం

## ట్రంప్‌ను నిలువరించేదెవరు?

పశ్చిమాసియాలో యుద్ధజ్వాలలు ఆరేలా లేవు. పరస్పర దాడులతో మరింత ఉద్రిక్తంగా మారుతోంది. దీంతో ప్రపంచ దేశాలు ఏమీ చేయలేని దుస్థితిలో ఉండిపోయాయి. అమెరికాను నిలువరించే పరిస్థితి ఏ దేశానికి లేకుండా పోయింది. సుంకాలు విధించినా చైనా, భారత్ లాంటి దేశాలు సైతం కిమ్మనకుండా మిన్నకుండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పుడు చమురు సంక్షోభం నేపథ్యంలోనూ అమెరికాను కట్టడిచేయగల శక్తి ఎవరికీ లేకుండా పోయింది. ట్రంప్ కూడా ఆయుధ బలంతో రెచ్చిపోతున్నాడు. ఇది ప్రపంచ వినాశనానికి కంకణం కట్టుకున్నట్‌ఉగా ఉంది. ఇంతటితోనే ఇది ఆగుతుందనుకోవడానికి లేదు. ఇక భూతలదాడులు జరిగితే నష్టం మరింత తీవ్రంగా ఉంటుంది. ఇరాన్‌లో భూతల దాడులకు అమెరికా సన్నద్ధమవుతుందంటూ వస్తున్న వార్తలు ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. ఈ దాడులను అడ్డుకొనేందుకు ఇరాన్ కూడా సన్నాహాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. అందులోభాగంగా 10 లక్షల మందికి పైగా సైన్యాన్ని సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. సైనికాధికారులను ఉటంకిస్తూ ఆ దేశ మీడియా ఈ విషయాన్ని ఇప్పటికే వెల్లడించింది. ఓ వైపు చర్చలు కొనసాగుతున్నాయంటూనే.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పశ్చిమాసియాలో తన సైనిక ఉనికిని విస్తరిస్తున్నారు. గల్ఫ్ దేశాల్లో తీవ్ర సంక్షోభం నెలకొన్నా పట్టించు కోవడం లేదు. ఆర్థికంగా దెబ్బతింటున్న పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలోనే బసిజ్ ఫోర్స్, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ తో సహా అనేక విభాగాలు తక్షణమే కదనరంగంలోకి వచ్చేవిధంగా దళాలను బలోపేతం చేస్తున్నట్లు ఇరాన్ సైనిక వర్గాలు పేర్కొన్నాయి. ఇరాన్ నేలపై అమెరికా సైన్యం అడుగుపెడితే.. వారికి నరకం చూపించేందుకు తమ యోధులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించాయి. స్వచ్ఛందంగా సైన్యంలో చేరతామని బసిజ్ ఫోర్స్, ఐఆర్‌జీసీలకు యువకుల నుంచి పెద్దఎత్తున అభ్యర్థనలు వస్తున్నట్లు వెల్లడించాయి. ఇదిలాఉండగా.. ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో యుద్ధంలో పాల్గొనేందుకు అర్హత వయసును కూడా ఇరాన్ తగ్గించినట్లు తెలుస్తోంది. 12 ఏళ్ల పిల్లలను సైతం యుద్ధంలో పాల్గొనేందుకు అనుమతివ్వాలని నిర్ణయించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. దీనికి 'ఫర్ ఇరాన్' అని పేరు పెట్టినట్లు వెల్లడించాయి. పెట్రోలింగ్, చెక్ పాయింట్ల దగ్గర వీరిని ఉంచనున్నారు. ఇదిలాఉండగా.. ఇరాన్‌తో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ సైనిక కొరతను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. అవసరమైన దానికంటే 12వేల మంది తగ్గినట్లు సైనికాధికారులు ప్రభుత్వానికి వెల్లడించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ కొరత కారణంగా ఐడీఎఫ్ కూలిపోయే ప్రమాదం ఉందని.. ఆ సంస్థ చీఫ్ ఆఫ్ స్టాఫ్, లెఫ్టినెంట్ జనరల్ ఐయాల్ జమీర్ ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. దీనికి సంబంధించి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో సహా ఇతర ఉన్నతాధికారులకు కూడా ఆయన లేఖ రాశారు. ఇకపోతే హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ సాగిస్తున్న దిగ్బంధనంతో నౌకాయానం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. చాలా దేశాల్లో చమురు, గ్యాస్ సంక్షోభానికి ఇది కారణమైంది. ఇప్పుడు మరో జలసంధికి ముప్పు ముంచుకొచ్చింది. తమ ఖర్గ్ దీవిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తే బాబ్ అల్ మాండెబ్ జలసంధిని అడ్డుకుంటామని ఇరాన్ అమెరికాను హెచ్చరించడమే ఇందుకు కారణం. ఆ నౌకామార్గమూ మూసుకుపోతే ప్రపంచానికి మరిన్ని కష్టాలు తప్పవంటున్నారు. అరేబియా ద్వీపకల్పానికి పశ్చిమాన మరో జలమార్గమే బాబ్ అల్ మాండెబ్ జలసంధి. అరబిక్ భాషలో బాబ్ అల్ మాండెబ్ అంటే 'కన్నీటి ద్వారం' లేదా 'విషాద ద్వారం' అని అర్థం. అక్కడ ప్రతికూల పరిస్థితుల కారణంగా అనేక నౌకలు ప్రమాదానికి లోనయ్యాయి. అందువల్లే ఈ మార్గానికి ఆ పేరు వచ్చింది. 1869లో సూయజ్ కాలువను తెరిచాక మాండెబ్ జలసంధికి ప్రాముఖ్యత పెరిగింది. ఇది మధ్యధరా సముద్రం, హిందుమహాసముద్రానికి మధ్య కీలక లంకెగా మారింది. మాండెబ్ జలసంధికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఇది యెమన్, జిబౌటి మధ్య ఉంది. ఎర్ర సముద్రాన్ని అరేబియా సముద్రంతో అనుసంధానం చేస్తోంది. సూయెజ్ కాలువ దిశగా వెళ్లే నౌకలు, చమురు ట్యాంకర్లకు ఇది కీలక నడవాగా మారింది. ఎర్ర సముద్రానికి, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌కు మధ్య ద్వారంలా వ్యవహరిస్తోంది. దీని వెడల్పు 30 మీటర్లు మాత్రమే. ఆసియా, ఐరోపా, ఉత్తర అమెరికా, పశ్చిమాసియా మధ్య ప్రయాణించే నౌకల మధ్య మాండెబ్ జలసంధి ఒక గేట్‌వేలా పనిచేస్తోంది. నిత్యం ఈ మార్గంలో 45 లక్షల బ్యారెల్ల చమురు రవాణా అవుతోంది. అంతర్జాతీయ వాణిజ్యం లో 10–12 శాతం దీని గుండానే పయనిస్తోంది. ప్రధానమైన మార్కెట్ల మధ్య ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జీ), తయారీ వస్తువులు, ఆహార పదార్థాలు ఈ మార్గంలోనే రవాణా అవుతున్నాయి. ఏటా రూ. 93.95 లక్షల కోట్ల విలువైన సరకులు మాండెబ్ జలసంధి గుండా రవాణా అవుతున్నట్లు అంచనా. తన అజమాయిషీ లో పనిచేసే హూతీలను ఇప్పటికే మాండెబ్ మార్గంలో ఇరాన్ మోహరించింది. యెమెన్‌లోని ఈ ముఠా.. తీరంలోని కొన్ని భాగాలను నియంత్రిస్తోంది. సముద్రంలోని లక్ష్యాలపై దాడి చేసే సామర్థ్యం ఈ ముఠాకు ఉంది. 2023 అక్టోబరు 7న గాజా యుద్ధం చెలరేగాక.. పాలస్తీనావాసులకు సంఘీభావంగా హూతీలు రంగంలోకి దిగారు.

## సంస్కృతినే మతంగా కలిగిన ఏకైక జాతి భారతజాతి:డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే

### రోళ్ళపాడులో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు





కర్నూలు, మార్చి 28 (శ్రీచక్ర): శ్రేష్ఠమైన సంస్కృతినే మతంగా కలిగిఉన్న జాతి ప్రపంచంలో హిందువులేనని, భారతీయ సంస్కృతి, హిందూ సంస్కృతి వేరుకాదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. మిడుతూరు మండలం, రోళ్ళపాడు గ్రామంలో వెలసిన శ్రీ రామాలయంనందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. తి.తి.దే. ధర్మాచార్యులు ఆమంచి వేంకటేశ్వర శర్మ భక్తాదులందరితో సామూహిక సంకల్పపూర్వక పూజలు నిర్వహించి, గోవుయొక్క పవిత్రతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పేరెడ్డి వేంకట రామిరెడ్డి, మాజీ సర్పంచ్ నాగారెడ్డి రామస్వామి రెడ్డి, విశ్వహిందూ పరిషత్ ప్రముఖ్ ఎన్.చిన్న నారాయణ, అర్చకులు టి.మనోహర్ శర్మ, ఇ. వెంకటేశ్వర్లు గౌడు, ఇ. నారాయణ గౌడు, యోగి ఎల్లయ్యతో పాటు భజన మండలి సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా "మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ డే "

**మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా విస్తృత తనిఖీలు**

**సరైన పత్రాలు లేని 52 వాహనాలు స్వాధీనం**

**41 లిక్కర్ బాటిళ్ళు సీజ్**





కర్నూలు, మార్చి 28 (శ్రీచక్ర): జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ పర్యవేక్షణలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పోలీసు సబ్ డివిజన్‌లలో శనివారం మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించారు. పత్తికొండ సబ్ డివిజన్ – హోళ గుంద పట్టణం , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ – మంత్రాలయం పట్టణం, ఆదోని సబ్ డివిజన్ – ఆదోని తాలుకా పియస్ పరిధిలోని చిన్న పెండెకల్ గ్రామం , కర్నూలు సబ్ డివిజన్ – కర్నూలు నాల్గవ పట్టణ పియస్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు , పోలీసు సిబ్బంది మొత్తం 196 మంది పాల్గొన్నారు. విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. 350 మంది వ్యక్తులను తనిఖీలు చేశారు. 50 అనుమానితుల ఇళ్ళను తనిఖీలు చేశారు. 77 వాహనాలను తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 52 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మంత్రాలయం పియస్ పరిధిలో 41 లిక్కర్ బాటిళ్ళను సీజ్ చేశారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక , చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి , ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేయించారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పోలీసు అధికారులు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని పోలీసు అధికారులు తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి , కర్నూలు మహిళా పియస్ డిఎస్పీ ఉపేంద్రబాబు సిఐలు, ఎస్సైలు , ఈగల్ టీం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిరాశ్రయుల వసతి గృహానికి ఫ్యాన్స్ అందించిన డాక్టర్. శంకర్ శర్మ



కర్నూలు, మార్చి 28 (శ్రీచక్ర): ఎండాకాలంలో వృద్ధులు చిన్నారులు తగిన జాగ్రత్తలు పాటించాలని కర్నూలుకు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ తెలిపారు. శనివారం కర్నూలు పట్టణ నిరాశ్రయుల వసతి గృహానికి డాక్టర్. శంకర్ శర్మ ఫ్యాన్లను బహుకరించారు. తల్లిదండ్రులను వృద్ధాప్యం లో వసతి గృహాల్లో వదలడం భాదకరం అన్నారు. వృద్ధాశ్రమంలో ఫ్యాన్ల కొరత ఉందని తన దృష్టికి రావడంతో ఫ్యాన్లను అందజేశానని భవిష్యత్తు లో నిరాశ్రయుల వసతి గృహానికి తన వంతు కృషి చేస్తానని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. నిరాశ్రయులైన వృద్ధులు, చిన్నారులను చూసుకోవాల్సిన భాద్యత ప్రభుత్వంతో పాటు సమాజం పైన కుడా ఉందన్నారు. మంచి వ్యక్తులు నిరాశ్ర యులకు తగినంత సహాయం చేయాలని సూచించారు. ఈకార్యక్ర మంలో వసతిగృహం నిర్వాహకురాలు శకుంతల పాల్గొన్నారు.

## తిరుమల గిరి ఫేస్ - 6' అనధికార లేఅవుట్ ప్లాట్లు కొని మోసపోవద్దని కమిషనర్



కర్నూలు, మార్చి 28 (శ్రీచక్ర): నగరంలోని లక్ష్మిపురం గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 696 (పి) నందు'తిరుమల గిరి ఫేస్ – 6' పేరుతో ఏర్పాటు చేసిన లేఅవుట్ అనధికారమని, అందులో ప్లాట్లు కొని మోసపోవద్దని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎల్ఆర్‌యస్ – 2020 పథకం ద్వారా సైతం రియల్ ఎస్టేట్ యజమానులు దరఖాస్తు చేసుకోలేదని, కాబట్టి అందులో రహదారులు, డ్రైనేజీ కాలువలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పించడం జరగదని స్పష్టం చేశారు. కావున నగర ప్రజలు గమనించి, అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయరాదని కమిషనర్ సూచించారు.

## డ్రగ్స్ అనర్థాలపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన తీసుకురావడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం

**పిట్ చట్టం 101 మంది పై అమలు చేసి జైల్లో పెట్టాం. ..**

**200 మంది పై చర్యలకు ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి**

**రాష్ట్రంలో 849 హాట్ స్పాట్స్ గుర్తించాం**

**ఆపరేషన్ వజ్రప్రహార్, ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ ద్వారా గంజాయి, డ్రగ్స్ ను పూర్తిగా అరికట్టేందుకు గట్టి చర్యలు :ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ**







కర్నూలు, మార్చి 28 (శ్రీచక్ర): డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని, సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారద్రోలుదామని ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ పిలుపునిచ్చారు. శనివారం కర్నూల్ , జి. పుల్లా రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈగల్ ఐజి ముఖ్య అతిథిగా పాల్గొని " డ్రగ్స్ వద్దు బ్రో " అనే కార్యక్రమం లో విద్యార్థులకు అవగాహన చేశారు. ఈసందర్భంగా ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ మీడియాతో మాట్లాడారు. శనివా కర్నూలు జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. 70 లక్షల మంది విద్యార్థులకు ఈ కార్యక్రమం చేరువ అయ్యేలా సంకల్పంతో అవగాహన కల్పిస్తున్నామన్నారు. డ్రగ్స్ వద్దు బ్రో అని , దేశ భద్రత గురించి , దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి కూడా డ్రగ్స్ ముట్టుకోకూడదని అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీసులు, ఈగల్ పోలీసులు కలిసి ఇంపాక్ట్ ఆపరేషన్ , ఆపరేషన్ చైతన్యం ద్వారా గంజాయి సాగు ను పూర్తిగా నిర్మూలించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ లో భాగంగా విద్యాసంస్థలు, పాఠశాలల పరిసర ప్రాంతాలలో పొగాకు రహిత ప్రాంతాలుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ ఈగల్ సైన్స్ , ఆపరేషన్ గరుడలో భాగంగా ఒరిస్సా నుండి వచ్చే గంజాయి అక్రమ రవాణా ను పూర్తిగా అరికట్టేందుకు గట్టిగా కృషి చేయడం జరిగిందన్నారు. ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా రాష్ట్రంలోని గత 12 సంవత్సరాల డేటా తో ప్రత్యేకంగా నార్కోటిక్ అఫెండర్స్ ట్రైనింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో 849 హాట్ స్పాట్స్ ను గుర్తించడం జరిగిందన్నారు. డ్రోన్ సర్వేలేయన్స్ , విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు, కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు ఏర్పాటు చేశామన్నారు. ఖమి చట్టం ద్వారా డ్రగ్స్ అక్రమ రవాణాలో పాల్గొనే బ్లేడ్ బ్యాచ్ నేరస్తులను ఒక సంవత్సరం పాటు జైలులో నిర్బంధించడానికి ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చాయన్నారు. ఈ ఖమి చట్టం క్రింద 101 మందిని జైల్లో పెట్టడం జరిగిందన్నారు. ఇంకా 200 మంది పై చర్యల కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. అవి కూడా ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయన్నారు. ఈ డ్రగ్స్ పెడ్లర్స్ కు గట్టి హెచ్చరికలు జారీ చేస్తున్నామన్నారు. వీరి పై కూడా ఖమి చట్టం ను ప్రయోగిస్తామన్నారు. డ్రగ్స్ పెడ్లర్స్ డ్రగ్స్ వ్యాపారాలకు ముగింపు పలకాలని, జన జీవన స్రవంతి లో ఉండాలని, ఎట్టి పరిస్థితులలో వాటి జోలికి వెళ్ళకూడదని, వారి ఆస్తులను జప్తు చేయడానికి ఔఆఖూ ంఅు విస్తృతంగా ఉపయోగిస్తామన్నారు.

## యుద్ధం... పర్యాటకానికి ఊతం


హైదరాబాద్, మార్చి 28 (న్యూస్ పల్స్) భారత్ అత్యంత సుందరమైన దేశం. మన దేశంలో చారిత్రక, పర్యాటక ప్రదేశాలు చాలా ఉన్నాయి. ఏటా లక్షల మంది మన దేశానికి పర్యాటకులుగా వస్తున్నారు. మన దేశీయులు కూడా ఏటా సెలవుల్లో పర్యాక, పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్తుంటారు. మన దేశం నుంచి కూడా విదేశాలకు వెళ్తుంటారు. అయితే తాజగా పశ్చిమాసియా యుద్ధ భయాలు గల్ఫ్ దేశాల సందర్శనలకు బ్రేక్ పడింది. 40?50 శాతం పర్యాటకులు తగ్గారు. భద్రతా ఆందోళనలతో విమాన టికెట్లు, హోటళ్ల రద్దులు పెరిగాయి. దీని ప్రభావంతో భారతీయుల వేసవి ప్రణాళికలు మారుతున్నాయహిమాచల్, ఉత్తరాఖండ్, లద్దాఖ్ ప్రాంతాల్లో బుకింగులు 30 శాతం పుంజుకున్నాయి. రిషికేశ్, షిల్లాంగ్, మనాలీలో చల్లని వాతావరణం వేసవి సెలవులకు ఆకర్షణగా మారాయి. 65% పర్యాటకులు దేశీయ ప్రదేశాలను ఎంచుకుంటున్నారు. దేశంలో 23 శాతం మంది ఆధ్యాత్మిక కేంద్రాల వైపు మొగ్గు చూపుతున్నారు. హరిద్వార్, బద్రీనాథ్, కైలాస్ మానసరోవర్ మార్గాలు జనాదరణ పొందుతున్నాయి. ఈ మార్పు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలకు పునరుజ్జీవనం తీసుకొస్తోంది. ఇక విదేశాలకు వెళ్లాలనుకునేవారు గల్ఫ్ దేశాలకు ప్రత్యామ్నాయంగా వియత్నాం, నేపాల్, శ్రీలంక, థాయ్‌లాండ్, ఇండోనేసియా వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. దీంతో ఆయా దేశాలకు టూర్ డిమాండ్ 25 శాతం పెరిగింది. ట్రావెల్ ఏజెన్సీలు ఈ దేశాల్లో ప్యాకేజీలను తగ్గించి, భారతీయులను ఆకర్షిస్తున్నాయి.

# గంజాయి విక్రయాస్తే కేసులు నమోదు చేస్తాం

## మంత్రాలయం లో ఆపరేషన్ వజ్ర పహార్ కార్యక్రమం:ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి




మంత్రాలయం, మార్చి 28,(శ్రీచక్ర) : గంజాయి విక్రయాలు చేస్తున్న వారు స్వచ్ఛందంగా నిలిపివేయాలని, లేదంటే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి అన్నారు. శనివారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు మండల కేంద్రమైన మంత్రాలయంలో ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డిఎస్పీ భార్గవి నేతృత్వంలో మంత్రాలయం సర్కిల్ సీఐ రామాంజులు, ఎస్సై మల్లికార్జున్ అధ్వర్యంలోఆపరేషన్ వజ్ర పహార్‌లో భాగంగా విస్తృత స్థాయి కార్డన్ ఢసెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఆపరేషన్ వజ్రపహార్ లో భాగంగా మంత్రాలయం లోని





లాడ్జ్‌లు, అనుమానిత ప్రాంతాలు, అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద లాడ్జిలలో తనిఖీ మరియు రౌడీ షీటర్ల ఇళ్లలో తనిఖీలు చేసి వారిని విచారణ చేశారు. వీడియోగ్రాఫర్ పర్యవేక్షణలో సోదాలు నిర్వహించారు. అనంతరం రికార్డులు లేని బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ భార్గవి మాట్లాడుతూ మంత్రాలయం పట్టణంలో అనుమనిత వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని ప్రజలను కోరారు. మహిళల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శ్రీమఠం చుట్టుపక్కల బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా తయారీ కేంద్రాలు, బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణం కల్పించడం పోలీసుల బాధ్యత అని తెలిపారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతం కావడంతో శాంతి భద్రతలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. పట్టణంలోలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. అనంతరం రికార్డులు సరిగా లేదని ద్విచక్ర వాహనాల కు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో సీఐ లు , ఎస్ఐ లు కానిస్టేబుల్ , తదితరులు ఉన్నారు.

## హిట్ అండ్ రన్ కేసులపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షించిన న్యాయమూర్తి



కర్నూలు లీగల్, మార్చి 28(శ్రీ చక్ర ): కర్నూలు జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్ లో హిట్ అండ్ రన్ కేసులపై జిల్లా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కర్నూలు, నంద్యాల జిల్లాలోని హిట్ అండ్ రన్ కేసులను త్వరగ పరిష్కరించి బాధితులకు నష్టపరిహారం అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి జిల్లాస్థాయి కమిటీలతో సమన్వయం చేసుకొని కేసులను వేగవంతమైన చేయాలన్నారు.జనరల్ భీమా క్లైములను సమర్పించడం కోసం రెవిన్యూ, పోలీస్, బీమా కంపెనీలతో సమన్వయం చేసుకోవాలని అలాగే హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు లేదా వారిపై ఆధారపడిన వారికి అర్హత ప్రకారం పరిహారం చెల్లింపు జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ ఆఫీసర్స్, జిల్లా ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్స్, డిటి ఆర్ బి అధికారులు, డిఎం అండ్ హెచ్ ఓ అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధుల శరణాలయాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి







కర్నూలు లీగల్, మార్చి 28(శ్రీ చక్ర ): కర్నూలులోని బి.క్యాంపులోని మన వృద్ధుల శరణాలయాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి శనివారం తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్లను న్యాయమూర్తి పరిశీలించారు. భోజన వసతి సదుపాయలను గురించి తెలుసు కొని సంతృప్తి వక్తం చేశారు. వృద్ధులకు నిరాశ్రయులకు ఏవైనా సమస్యలుంటే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100కు కాల్ చేస్తే వారి చట్ట పరమైన సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ యూనిట్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఆశ్రమ నిర్వాహకులు ఇస్మాయిల్ తదితరులు పాల్గొనారు.

## హోమియో మందులు పంపిణీ.



కోట : మార్చి 28 (శ్రీ చక్ర):కోట మండలం వంజివాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ఉదయం స్థానిక పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు, ఉపాధ్యాయులకు,గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు సోకకుండా హోమియో మందులు పంపిణీ చేశారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగయ్య ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ధ్యేయంతో ఈ వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని లీలా మోహన్ కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంవీ రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలామోహన్ కృష్ణ,విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు నాగయ్య,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## గెలుపు నిర్ణయించేది వారే...

కోల్ కత్తా, మార్చి 28, (న్యూస్ పల్స్) సరిగ్గా నెల రోజుల తర్వాత ఎన్నికలు జరుగనున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ నాలుగోసారి విజయం సాధించాలనిచూస్తోంది. బీజేపీ త్రణమూల్‌కు బ్రేక్ వేయాలని చూస్తోంది. బెంగాల్ రాజకీయాలను శాసించే కీలకమైన శక్తి ముస్లిం సమాజం. బెంగాల్ రాజకీయాలను ఏడు దశాబ్దాలుగా శాసిస్తున్నారు.పశ్చిమ బెంగాల్‌లో ముస్లిం జనాభా 1951లో 19.6 శాతం ఉండేవారు. ప్రస్తుతం 33 శాతానికి పెరిగారు. అంటే దాదాపు రెంట్టింపు అయ్యారు. 85 స్థానాల్లో వీరే విజేతలను నిర్ణయిస్తారు, మరో 30?40 సీట్లలో ప్రభావం చూపుతారు. మొత్తం 120 నియోజకవర్గాల్లో వారి ఆధిపత్యం రాజకీయాలను శాసిస్తుంది.ముర్షిదాబాద్‌లో 46 శాతం, మాల్దాలో 51 శాతం, పశ్చిమ దినాజ్‌పూర్‌లో 50 శాతం, వీర్‌భూమిలో 50 శాతం, దక్షిణ 24 పర్గణాల్లో 30 శాతం ముస్లిం ఓటర్లు ఉన్నారు. ఈ ప్రాంతాల్లో 85 స్థానాల్లో ముస్లిం అభ్యర్థులనే పార్టీలు బరిలో దింపుతాయి

## కడూరు పిఏసిఎస్ సర్వసభ్య సమావేశం
## రైతులకు రుణాలు, సౌకర్యాల విస్తరణపై దృష్టి



వరదయ్యపాలెం, మార్చి 28(శ్రీచక్ర):కడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) 2025?26 సంవత్సరానికి సంబంధించిన సర్వసభ్య సమావేశం సీఈఓ సంపత్ ఆధ్వర్యంలో, చైర్మన్ నందకిశోర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో డైరెక్టర్లు రవి, రమేష్ పాల్గొని పలు ముఖ్య అంశాలపై చర్చించారు.సంఘం ద్వారా రైతులకు విస్తృత స్థాయిలో ఆర్థిక సహాయం అందించబడినట్లు చైర్మన్ తెలిపారు. షార్ట్ టర్మ్ లోన్ (ఎస్టిఓ) కింద ఎకరానికి రూ.3 లక్షల చొప్పున 19 మందికి రూ.64.15 లక్షలు మంజూరు చేయగా, వాయా పథకం ద్వారా 20 మందికి ఎకరాకు రూ.80 వేల చొప్పున రూ.15.50 లక్షలు అందించారు.పర్సనల్ గోల్డ్ లోన్ కింద 599 మందికి రూ.5.93 కోట్లకు పైగా రుణాలు ఇవ్వగా, వ్యవసాయ గోల్డ్ లోన్ ద్వారా 51 మంది రైతులకు రూ.77 లక్షలకు పైగా సహాయం అందించారు. అదేవిధంగా, యూరియా సరఫరాలో భాగంగా 760 మంది రైతులకు బస్తా రూ.270 చొప్పున మొత్తం 4050 బస్తాలు పంపిణీ చేశారు.రైతుల నుండి ధాన్యం కొనుగోలు కార్యక్రమం కూడా విస్తృతంగా నిర్వహించబడింది. 1183 మంది రైతుల వద్ద నుండి 3,71,835 బస్తాల ద్వారా 1,48,734 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా, ఇందిరానగర్‌లో దాదాపు రూ.80 లక్షల వ్యయంతో 6000 చదరపు అడుగుల బహుళ ప్రయోజన గిడ్డంగి నిర్మాణం పూర్తి చేసామని, త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.అలాగే పిఏసిఎస్ స్వంత భవనం నిర్మాణంపై డీసీసీబీ చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డిని సంప్రదించగా, స్థలం సేకరణ పూర్తయిన వెంటనే అనుమతులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని స్థానిక తహసీల్దార్ సుధీర్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు.గతంలో సంతవేలూరు, కడూరు, బత్తలవల్లం, పాండూరు గ్రామాలలో ఉన్న పిఏసిఎస్ ఆస్తులపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చైర్మన్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రైతులు దశరధన్, రమేష్ రెడ్డి, వెట్టి సుబ్రహ్మణ్యం,మురళి నాయుడు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.కడూరు పిఏసిఎస్ కార్యకలాపాలలో రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. రుణాల పంపిణీ, ఎరువుల సరఫరా, ధాన్యం కొనుగోలు వంటి అంశాల్లో సంఘం చురుకైన పాత్ర రైతుల అభివృద్ధికి దోహదం చేస్తోంది. భవిష్యత్తులో మౌలిక వసతుల పెంపు, స్వంత భవనం ఏర్పాటు వంటి చర్యలు సంఘాన్ని మరింత బలోపేతం చేయనున్నాయి.


## కోట ప్రధాన రహదారికి 200 వాట్ల హై-పవర్ ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు.., ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు, వినోద్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రజలు, వ్యాపారస్తులు..,




కోట :మార్చి 28 (శ్రీ చక్ర):కోట పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధాన రహదారిని విద్యుత్ వెలుగులతో సుందరంగా మారుస్తున్నారు.గూడూరు ఎమ్మెల్యే పాశిం.సునీల్ కుమార్ సహకారంతో,మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని శనివారం ఈ హై-పవర్ ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించారు.కోట పంచాయతీ నిధులతో గాంధీ బొమ్మ సెంటర్ నుండి క్రాస్ రోడ్డు వరకు ఉన్న ప్రధాన మార్గంలో ఈ పనులు జరుగుతున్నాయి.గతంలో ఇక్కడ కేవలం 36 వాట్ల సామర్థ్యం గల లైట్లు ఉండేవి.ప్రజలు, వ్యాపారస్తుల విజ్ఞప్తి మేరకు వినోద్ కుమార్ రెడ్డి ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి,పాత లైట్ల స్థానంలో అత్యంత శక్తివంతమైన 200 వాట్ల హై-పవర్ ఎల్ఈడీ లైట్లను అమర్చేలా చర్యలు తీసుకున్నారు.మొత్తం 60 లైట్లను ఏర్పాటు చేస్తుండటంతో రాత్రి వేళల్లో కూడా ఈ రహదారి పగలును తలపిస్తూ కాంతివంతంగా మారనుంది. ప్రస్తుతం ప్రారంభమైన ఈ పనులు మరో రెండు రోజుల్లో పూర్తి కానున్నాయి.ఎమ్మెల్యే సునీల్ కుమార్,మాజీ ఎంపీపీ వినోద్ కుమార్ రెడ్డిలకు కోట ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు. భవిష్యత్తులో కోటను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా వినోద్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోట ఉపసర్పంచ్ గాది విజయభాస్కర్,స్థానిక నాయకులు,వ్యాపారులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## తిన్నెలపూడిలో అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు...,

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గండవరం.సుష్మా రెడ్డి..,**
**గూడూరు ఎమ్మెల్యే సహాయ, సహకారాలతో పంచాయతీని అభివృద్ధి చేస్తా...!**





కోట : మార్చి 28 (శ్రీ చక్ర): తిన్నెలపూడి గ్రామంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవం గా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరిగాయి.గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద విద్యుత్ దీపాలు, పుష్పాలంకరణతో శోభాయ మానంగా దర్శనమి చ్చాయి, ఉదయం నుండే భక్తులు రామనామ స్మరణ తో ఆంజనేయస్వామి విగ్రహం వద్ద పోటెత్తారు ఈ వేడుకల్లో భాగంగా తిన్నెలపూడి గ్రామ టిడిపి నాయకురాలు గండ వరం సుష్మా రెడ్డి శ్రీ అభయ ఆంజ నేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్ర మానికి గండవరం.సుష్మా రెడ్డి మూడు రోజులు పాటు వైభవంగా జరిగే కావమ్మ భజన కథకు 5000 రూపాయలును విరాళంగా అందిం చారు.అన్నదాన కార్యక్రమానికి తీర్థ ప్రసాదములు, నైవేద్యములకు ఉ భయ దాతగా వ్యవహరించారు. ఆలయ ప్రధాన అర్చకులు కారం పూడి.శివ శంకర్ శర్మ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి సుష్మా రెడ్డికి భక్తులకు హారతులు తీర్థప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా సుష్మా రెడ్డి మాట్లాడుతూ తమ ఎమ్మెల్యే పాశం సునీల్ కు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ ఎమ్మెల్యే సహకారం తో తిన్నెల పూడి గ్రామపంచాయతీ అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్తునందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా తిన్నెలపూడి పంచాయతీ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతున్నానని ప్రజలందరిపై శ్రీరాముని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ శ్రీరాముని కోరుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించారు

## కోట లో స్వచ్ఛరథం ప్రారంభోత్సవం..,
## వ్యర్థాలివ్వండి..నిత్యావసరాలు తీసుకోండి..,



కోట :మార్చి 28 (శ్రీ చక్ర): గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఎంపీడీవో కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పలగాటి.భాస్కర్ రెడ్డి జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్. జలీల్ అహ్మద్,ఎమ్ పి పి వేమారెడ్డి సౌజన్య రెడ్డి,ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్ "స్వచ్ఛ రథం" ప్రారంభోత్సవాన్ని రిబ్బన్ కటింగ్ చేసి టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఇంటింటికీ వచ్చే 'స్వచ్ఛ రథం'కు పనికిరాని ప్లాస్టిక్ బాటిళ్లు,కవర్లు,ప్యాకెట్లు, గాజు సీసాలు,పేపర్లు,పుస్తకాలు, అట్టపెట్టెలు,నూనె డబ్బాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు,ఇనుము, స్టీల్,అల్యూమినియం,తదితర వస్తువులు ఇవ్వవచ్చు.తూకం వేసి సమానమైన నగదు లెక్కించి సరిపడా నిత్యావసర సరకులు ఇస్తారు.సబ్బులు,టూత్‌పేస్టులు, ఉల్లిపాయలు వంటి 20 రకాల నిత్యావసర వస్తువులు ఉంటాయని నాయకులు పలగాటి. భాస్కర్ రెడ్డి,షేక్ జలీల్ అహ్మద్ లు తెలిపారు.ప్రతి గ్రామంలో 25 రోజులకు వెళ్ళేలా ప్రణాళిక రూపొం దించారు,"స్వచ్ఛ రథం" మీ ఇంటి ముందుకు వస్తే వ్యర్థాలివ్వండి నిత్యావసరా లు తీసుకోండి అని ఎంపీపి సౌజన్య రెడ్డి,ఎంపిడిఓ దిలీప్ కుమార్ లు తెలిపారు.గ్రామాలు పరిశుభ్రంగా మారటం,వ్యర్థాలకు నిత్యావసరాలు ఇంటి వద్దే లభిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల.మధు యాదవ్, మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుమల శెట్టి.కోటేశ్వరరావు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లె మల్లు.వెంకటకృష్ణారెడ్డి,మండల సోషల్ మీడియా అధ్యక్షులు మిజురు మధుబాబు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తల్లం. శ్రీనివాసులు, బూత్ ఇంచార్జ్ నాగేంద్ర,గుండల మధు యాదవ్,ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది,తదిరులు పాల్గొన్నారు.

## విధులకు గైహాజరైతే షోకాజ్ నోటీసులు : కలెక్టర్ షణ్మోహన్ ఆదేశం



కాజులూరులో తలెత్తిన సమస్య వెంటనే దిద్దుబాటు.కాజులూరు, మార్చి 28(శ్రీచక్ర) కాజులూరు మండలంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సుడిగాలి పర్యటనలో విధుల్లో లేని వారికి సోకాస్ నోటీసు ఇవ్వాలంటూ ఎంపీడీవో జే రాంబాబుకు ఆదేశాలు జారీ చేశారు.దీంతో మండల కేంద్రమైన కాజులూరులో సచివాలయం పరిధిలో పనిచేస్తున్న మహిళా పోలీస్ సంతకం హాజరు పట్టిలో లేకపోవడంతో కలెక్టర్ గమనించి విధులకు గైర్హాజరు అయిన వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఎంపీడీవో రాంబాబుకి ఆదేశాలు జారీ చేశారు. అయితే దీంతో విషయం తెలుసుకున్న ఎంపీడీవో రాంబాబు వెంటనే మహిళా పోలుసు లీవ్ లో ఉన్నట్లుగా కలెక్టర్ షణ్మోహన్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను దిద్దుబాటు చేశారు. అయితే అటెంన్స్ రిజిస్టర్లో మహిళా పోలీసు లీవ్ లో ఉన్నట్లు మెన్షన్ చేయకపోవడంతో సమస్య తలెత్తింది.అయితే వాస్తవానికి ఇక్కడ మహిళా పోలీస్ కి లీవు మంజూరు చేసింది తానేనని ఎంపీడీవో జె.రాంబాబు పేర్కొనడం గమనార్హం.

## ఆర్డీఓ భాగ్యవతిని మర్యాదపూర్వకంగా కలిసిన విద్యావేత్త లయన్ జి.వి. రావు.



రామచంద్రపురం, మార్చి 28( శ్రీచక్ర)రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్డిఓ పి.భాగ్యవతిని మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయిన్ జి. వి.రావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్డీవోకు, రావు పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేసారు. తమ విద్యాసంస్థలలో అధిక శాతం బాలికలు,యువతులు విద్యను అభ్యసిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా రావు ఆర్డీవోకి వివరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో స్పందిస్తూ..గ్రామీణ ప్రాంతాలలో విద్యా వ్యాప్తికి,ప్రత్యేకించి బాలిక విద్యను ప్రోత్సహిస్తున్న జి.వి.రావు అభినందనీయులని పేర్కొన్నారు.

## రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకాడెమిక్ ఆడిట్ విజయవంతం

### ఆడిట్ అకాడమిక్ నాణ్యత పెంపొందించేందుకు దోహదం



రామచంద్రపురం, మార్చి 28( శ్రీచక్ర)రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్. సి.హెచ్. రామకృష్ణ ఆధ్వర్యంలో 2025?26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకాడెమిక్ ఆడిట్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆడిట్ కార్యక్రమం ద్వారా బోధన, అభ్యాసం, విద్యార్థుల ప్రగతి, ఫలితాలు, అధ్యాపకుల పనితీరు , విభాగ అభివృద్ధి అంశాలను సమగ్రంగా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి పి.ఆర్. ప్రభుత్వ కళాశాల కాకినాడకు చెందిన రసాయనశాస్త్ర విభాగం ఉపన్యాసకులు డా. సి.హెచ్. ప్రవీణ్ ,ప్రభుత్వ డిగ్రీ కళాశాల తుని కంప్యూటర్ సైన్స్ విభాగం ఉపన్యాసకులు రస్మి రంజన్ ఖానాసామా ఆడిటర్లుగా విచ్చేసి, కళాశాల పనితీరును పరిశీలించారు.ఆడిట్ సందర్భంగా విభాగంలో అమలు చేస్తున్న బోధనా విధానాలు, విద్యార్థుల అకాడెమిక్ ఫలితాలు, ప్రాజెక్టులు, సెమినార్లు, సహపాఠ్య కార్యక్రమాలు , డిజిటల్ లెర్నింగ్ వనరులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విభాగ అభివృద్ధికి అవసరమైన సూచనలు సైతం చేసారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. రామకృష్ణ , ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ వై. పద్మజ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అకాడెమిక్ నాణ్యతను మరింత పెంపొందించేందుకు ఈ ఆడిట్ ఎంతో ఉపయోగపడుతుందని ప్రిన్సిపాల్ రామకృష్ణ పేర్కొన్నారు.

## పాడి రైతుల అభివృద్ధికి విజ్ఞాన యాత్రలు దోహదం



రామచంద్రపురం, మార్చి 28( శ్రీచక్ర)పాడి రైతుల అభివృద్ధి, ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న పాడి రైతుల విజ్ఞాన యాత్ర బస్సును రామ చంద్రపురంలో శనివారం ప్రారంభించారు. కూటమి పార్టీ వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఆత్మ ఏడి బి నాగ కుమార్, పశుసంవర్ధక శాఖ ఏడి ఓ రామకృష్ణలు జెండా ఊపి బస్సును ప్రారంభించారు.ఈ విజ్ఞాన యాత్ర ద్వారా రైతులకు ఆధునిక పాడి పశు సంరక్షణ, పాల ఉత్పత్తి పెంపు పద్ధతులపై అవగాహన కల్పించనున్నట్లుతెలిపారు. ముఖ్యంగా వెంకట రామన్నగూడెం పశు రీసెర్చ్ సెంటర్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి రైతులను సాంకేతికంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా ఈ విజ్ఞాన యాత్రను నిర్వహించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ పాడి రైతుల విజ్ఞాన యాత్ర ద్వారా పాల ఉత్పత్తి పెంపు, పశు సంరక్షణలో నూతన పద్ధతులపై రైతులకు స్పష్టమైన అవగాహన ఏర్పడుతుందని అన్నారు. పాడి- పశుసంరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, దేశానికి అన్నం పెట్టే రైతులు ఆర్థికంగా బలపడితేనే దేశం సమృద్ధిగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గం నుంచి మొత్తం 41 మంది రైతులను ఈ విజ్ఞాన యాత్రకు పంపుతున్నట్లు తెలిపారు. గంగవరం మండలం నుంచి 20 మంది, రామచంద్రపురం మండలం నుంచి 21 మంది రైతులు పశు వైద్యాధికారులతో కలిసి విజ్ఞన యాత్రకు వెళ్లారన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పాడి పరిశ్రమలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కె గంగవరం మండల పశువైద్యాధికారిని భావన జ్యోతి, పేకేరు పశు వైద్యాధికారి సురేష్ బాబు, వెల్ల పశు వైద్యాధికారి అనిల్ విల్సన్, సిబ్బంది, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, ఏఎంసీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, మేడిశెట్టి సూర్య నారాయణ, పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.


## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత





రామచంద్రపురం, మార్చి 28 (శ్రీచక్ర) పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురం పురపాలక సంఘం పరిధిలోని శ్రీ కృత్తివెంటి వీర్రాజు పంతులు హార్టీకల్చరల్ , పాలిటెక్నిక్ కళాశాల బాలికల వసతి గృహం మెయిన్ రోడ్ వద్ద మునిసిపల్ కమిషనర్ కెవిఆర్ రాజు అధ్యక్షతన ప్రతినెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యం హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలను "జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్"గా తీర్చిదిద్దడం అత్యవసరమని పేర్కొన్నారు.విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, చెత్తను తడి, పొడి మరియు ప్రమాదకర వ్యర్థాలుగా వర్గీకరించడం ఎంతో ముఖ్యమని చెప్పారు. తడి చెత్త నుండి ఆర్గానిక్ విధానంలో కంపోస్ట్ తయారు చేయడం, పొడి చెత్తను రీసైక్లింగ్ సెంటర్లకు పంపించడం ద్వారా సర్కులర్ ఎకానమీ సాధ్యమవుతుందని వివరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు ఆర్ పి లు, విద్యార్థులు మొక్కలను బహుమతిగా అందజేశారు. అలాగే ఆర్.పిలు, ఎస్ హెచ్ జి సభ్యులకు గృహ స్థాయిలో కంపోస్టింగ్ నిర్వహించేందుకు అవసరమైన బిన్లు, కొబ్బరిపట్టు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో యువత ముందుండాలని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రి శ్వంతరాయ్, సలాది నాయుడు, ఉండవెల్లి శివ, నారపురెడ్డి బలరాం, కంచుమర్తి బాబురావు , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, గడి గోవిందు, దంగేటి గౌరీ శంకర్, కూటమి పార్టీ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లా కలెక్టర్ గ విజయ సునీత. బాధ్యతలు స్వీకరణ :జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ.రూపొందిస్తాం





మార్కాపురం మార్చి 28 (శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా అభివృద్ధికి ప్రత్యేక.కార్యచరణ.రూపొందిస్తామని నూతన కలెక్టర్ ఎం విజయ సునీత వెల్లడించారు.. మార్కాపురం కలెక్టరేట్లో శనివారం ఆమె నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమైన వెలుగొండ ప్రాజెక్టు పనులు వేగవంతం.చేసి.నీరు.అందించేందుకు .ప్రత్యేక.చర్యలు.తీసుకుంటామన్నారు. మార్కాపురం ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు చొరవ చూపుతామన్నారు. ముఖ్యంగా ఈ జిల్లాలో ఉన్న రెవెన్యూ సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో అందుబాటులో ఉంటూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తామని వివరించారు. అంతకుముందు ఆమె మార్కాపురంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు ఇచ్చి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు కలెక్టరేట్ వచ్చిన ఆమెకు జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు ముందుగా స్వాగతం పలికారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు ఆమెకు పుష్ప గుచ్చాలు అందజేసి అభినందన తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ తో కలిసి నూతన కలెక్టరేట్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలోగనుల శాఖ ఏడి రవికుమార్, డి ఎం హెచ్ ఓ వాణిశ్రీ, వ్యవసాయ శాఖ ఇన్చార్జి జెడి బాలాజీ నాయక్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ జన్నెమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన కలెక్టర్

మార్కాపురం మార్చి 28 (శ్రీ చక్ర)మార్కాపురం లోని జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాయవరం బస్సు ప్రమాద బాధితులను జిల్లా నూతన కలెక్టర్ ఎం. విజయ సునీత శనివారం రాత్రి పరామర్శించారు.ఈ సందర్భంగా వైద్యం అందుతున్న తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండి పూర్తిగా కోలుకున్న తర్వాతనే ఇక్కడ నుంచి వెళ్లాలని వారికి భరోసానిచ్చారు.చిన్న చిన్న గాయాలతో కోలుకొని ఇంటికి వెళ్లిన వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఏదైనా అవసరమైతే వారికి సైతం వైద్య పరంగా సహాయం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డిఎంహెచ్వో వాణిశ్రీ, జిల్లా మలేరియా అధికారి రాహుల్, ఇతర ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.



## బస్సు ప్రమాదంలో ఘటనలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన సీ.ఐసుబ్బారావు.కు.యాదవ.సంఘం.ఆధ్వర్యంలో. దుష్యాల్వాతో ఘన సన్మానం




మార్కాపురం మార్చి 28 (శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా రాయవరం గ్రామం వద్ద జరిగినటువంటి ఘోర బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన .వారిపట్ల.ఎంతోదయాగుణంతో, ధైర్య సాహసాలతో సేవా కార్యక్రమాలు. నిర్వహించినటువంటి.యాదవ.ముద్దుబిడ్డ.మార్కాపురం జిల్లా కేంద్ర మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ పన్దరబోయిన సుబ్బారావు.యాదవ్ను. ఆయన.కార్యాలయంలో కలిసి ఘనంగా సత్కరించిన మార్కాపురం జిల్లా అఖిల భారత యాదవ మహా సంఘం శాఖ నాయకులు. ఈ దుస్సంఘటన లో అసువులు బాసిన వారందరికీ తమ.సంఘం.తరఫున.నివాళు లర్పిస్తున్నామని, గాయపడి వైద్యశాలలో ఉన్నటువంటి వారందరూ త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నామని అఖిలభారత యాదవ మహా సంఘం జిల్లా నాయకులు బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మరణించిన వారి కుటుంబాలకు తీవ్ర గాయాల పాలైన కుటుంబాలకు తగు రీతిలో అండగా నిలిచినందుకు మరియు వైఎస్ఆర్పిపి జిల్లా నాయకులు కూడా తగువిధంగా స్పందించి సహకారాన్ని ప్రకటించినందుకు తమ సంఘం తరపున అభినందనలుతెలియజేస్తున్నామన్నారు. పందర బోయిన సుబ్బారావు యాదవ్ అనేకమంది తన సిబ్బందితో తోటిఉద్యోగులతో కలిసి గాయపడిన వారిని త్వరితగతిన వైద్యశాలకు పంపించడంలో చూపిన చొరవ అభినందనీయమన్నారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు యాదవ్ను సన్మానించిన వారిలో యువ న్యాయవాది పిన్నిక నాగార్జున ప్రసాద్ పి ఎన్ పి యాదవ్, దోర్నాల ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్ గిద్దలూరు బండి రాజగోపాల్ యాదవ్, రాజు యాదవ్, గంగుల ఎల్లయ్య యాదవ్,పిన్నిక చక్రపాణి యాదవ్ అల్లంరాజు శ్రీనివాస్యాదవ్ ,బత్తుల పెద్ద అల్లూరయ్యా యాదవ్ , బోరి గొర్ల గాలయ్య యాదవ్, బాల గోవిందు యాదవ్, అజయ్ యాదవ్ లు ఉన్నారు


## స్వర్ణాంధ్ర. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జెండా ఊపి ప్రారంభించిన సబ్ కలెక్టర్ పులి శ్రీనివాసులుపరిసరాల శుభ్రత మనందరి బాధ్యత.



మార్కాపురం మార్చి 28 (శ్రీ చక్ర)మార్కాపురం.స్వర్ణాంధ్ర..స్వచ్ఛ.ఆంధ్ర .కార్యక్రమాన్ని ప్రారంభించిన జాయింట్.కలెక్టర్.శ్రీనివాసులు. .ప్రతి.ఒక్కరూ .పరిసరాలను.శుభ్రంగా .ఉంచుకోవాలని తడి చేద్దాం పొడి చెత్త వేరుగా గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలని మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు పేర్కొన్నారు. మార్కాపురం మండలం రాయవరం గ్రామంలో ఎంపీడీవో బాల చెన్నయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ప్రభాకర్, డి ఎల్ డి ఓ బాలాజీ నాయక్,పంచాయతీ కార్యదర్శి గురవయ్య రాయవరం గ్రామ సర్పంచ్ కే సారపు భాగ్యమ్మ కోటయ్య.వెలుగు, సచివాలయ ఉద్యోగులు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకం రద్దు : డాక్టర్ ఏలూరి హర్షం

మార్కాపురం మార్చి 28 (శ్రీ చక్ర)మార్కాపురం:ఇంధన ధరల విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయంపై బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పెట్రోల్పై ఎక్సైజ్ డ్యూటీని రూ.13 నుంచి రూ.3కు తగ్గించడం, డీజిల్పై ఉన్న రూ.10 ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా రద్దు చేయడం ప్రజలకు భారీ ఉపశమనం కలిగించే నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితులు, ముఖ్యంగా గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల కారణంగా ఇంధన సరఫరాలో ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నప్పటికీ, దేశ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం కేంద్ర ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనమని ఆయన అన్నారు.సాధారణంగా ఇలాంటి సంక్షోభ పరిస్థితుల్లో ప్రభుత్వాలు ప్రజలపై పన్నుల భారం మోపడం జరుగుతుందని, అయితే బీజేపీ ప్రభుత్వంలో మాత్రం ప్రజలపై అదనపు భారం పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయం ద్వారా సాధారణ ప్రజలు, రైతులు, రవాణా రంగం వంటి అన్ని వర్గాలకు ఉపశమనం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ ఎక్సైజ్ సుంకం తగ్గింపు నిర్ణయం ప్రజాహితానికి అనుకూలంగా తీసుకున్న కీలక నిర్ణయమని, దేశ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుతూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకున్న చర్యగా డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి కొనియాడారు.



# "మిల్ మేకర్ బ్రెడ్ ఆమ్లెట్" ఇలా చేస్తే ముక్క కూడా వదలరు !!



గుడ్డు అనేది పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ ఆరోగ్యానికి మేలు చేయడమే.. కాకుండా ఎక్కువగా ఇష్టపడే ఆహారంగా గుర్తింపు పొందింది. అత్యంత పోషక విలువలతో కూడిన సంపూర్ణ ఆహారంగా కూడా గుడ్డు పరిగణించబడుతుంది. దీని వల్ల ప్రోటీన్, విటమిన్ ం, ఆ, ఇ, ః12, ఫోలేట్, సెలీనియం వంటి ముఖ్యమైన పోషకాలు శరీరానికి అందుతాయి. గుడ్డు తినడం వల్ల శక్తి పెరుగుతుంది, కండరాలు బలపడతాయి, రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. అంతే కాకుండా భారతదేశంలో గుడ్డుతో చేసే వంటకాలకు విశేష ప్రాధాన్యం ఉంది. ఒమ్లెట్, బాయిల్డ్ ఎగ్, స్క్రాంబుల్ లేదా బిర్యానీలా ఎన్నో రకాల వంటకాలు ఉన్నాయి.ఉరుకుల పరుగుల జీవితంలో ఉదయాన్నే ఆరోగ్యకరమైన, రుచికరమైన అల్పాహారం తక్కువ సమయంలో తయారు చేసుకోవడం అంటే ఒక సవాలు అనే చెప్పాలి. అటువంటి వారికి మిల్ మేకర్ బ్రెడ్ ఆమ్లెట్ ఒక అద్భుతమైన ఎంపిక. శాకాహార ప్రోటీన్ (సోయా), జంతు ప్రోటీన్ (గుడ్లు) కలయికతో తయారయ్యే ఈ వంటకం కండరాల పుష్టికి, బరువు తగ్గాలనుకునే వారికి ఎంతో మేలు చేస్తుంది. సోయా చంక్స్, గుడ్ల వల్ల శరీరానికి అవసరమైన ప్రోటీన్ పుష్కలంగా అందుతుంది. తక్కువ కార్బోహైడ్రేట్లు, ఎక్కువ ప్రోటీన్ ఉండటం వల్ల ఇది డయాబెటిస్ ఉన్నవారికి కూడా మంచి అల్పాహారం. ఈ టేస్టీ రెసిపీ మీకోసం..మిల్ మేకర్ (సోయా చంక్స్): 1/2 కప్పు (చిన్నవి అయితే బాగుంటాయి) కూరగాయలు: సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కొత్తిమీర, క్యారెట్ తురుము (ఆప్షనల్)

మసాలాలు: రుచికి తగినంత ఉప్పు, కారం, చిటికెడు పసుపు, గరం మసాలా లేదా మిరియాల పొడి

నూనె/వెన్న/నెయ్యి: వేయించడానికి సరిపడా

**తయారీ విధానం:**

మిల్ మేకర్ సిద్ధం చేయడం: ముందుగా మిల్ మేకర్‌ను వేడి నీటిలో 5-10 నిమిషాలు నానబెట్టాలి. అవి మెత్తబడ్డాక చల్లని నీటితో కడిగి, నీరు అస్సలు లేకుండా గట్టిగా పిండేయాలి. వీటిని చాలా చిన్న ముక్కలుగా (కీమా లాగా) కట్ చేసుకోవాలి.

**ఎగ్ మిశ్రమం:** ఒక వెడల్పాటి గిన్నెలో గుడ్లను కొట్టి పోయాలి. అందులో తరిగిన మిల్ మేకర్ ముక్కలు, ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కొత్తిమీర, ఉప్పు, కారం, పసుపు, గరం మసాలా వేసి బాగా గిలకొట్టాలి (చిప్తతిబని). మిశ్రమం ఎంత బాగా కలిస్తే ఆమ్లెట్ అంత మెత్తగా వస్తుంది.

పాన్ సిద్ధం చేయడం: స్టవ్ మీద నాన్-స్టిక్ పాన్ పెట్టి కొద్దిగా వెన్న లేదా నూనె వేసి వేడి చేయాలి.

**ఆమ్లెట్ వేయడం:** సిద్ధం చేసుకున్న ఎగ్-మిల్ మేకర్ మిశ్రమాన్ని పాన్ మీద సమానంగా పరచాలి. మంటను తక్కువలో ఉంచాలి.

**బ్రెడ్ ప్లేసింగ్:** ఆమ్లెట్ పచ్చిగా ఉన్నప్పుడే రెండు బ్రెడ్ స్లైస్‌లను దానిపై ఉంచి, వెంటనే తిరగేసి మళ్ళీ అదే చోట పెట్టాలి. దీనివల్ల ఆమ్లెట్ మిశ్రమం బ్రెడ్‌కు రెండు వైపులా అంటుకుని రుచిగా ఉంటుంది.

**టోస్టింగ్:** ఆమ్లెట్ ఒకవైపు వేగాక, బ్రెడ్ స్లైస్‌లతో సహా జాగ్రత్తగా తిరగేయాలి. బ్రెడ్ గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చే వరకు రెండు వైపులా వెన్నతో కాల్చుకోవాలి.

**అదనపు చిట్కాలు**

**చీజ్ స్లైస్:** పిల్లలకు ఇచ్చేటప్పుడు బ్రెడ్ మధ్యలో ఒక చీజ్ స్లైస్ పెడితే మరింత రుచిగా ఉంటుంది.

**వెజిటబుల్ లోడ్:** ఆమ్లెట్ మిశ్రమంలో సన్నగా తరిగిన క్యాప్సికమ్ లేదా క్యారెట్ తురుము వేస్తే ఫైబర్ శాతం పెరుగుతుంది.

**మసాలా ట్విస్ట్:** గరం మసాలాకు బదులు 'పెరి-పెరి' మసాలా లేదా 'చాట్ మసాలా' వాడితే ఒక కొత్త ఫ్లేవర్ వస్తుంది.

**బ్రెడ్ ఎంపిక:** బరువు తగ్గాలనుకునే వారు వైట్ బ్రెడ్ కు బదులుగా బ్రౌన్ బ్రెడ్ వాడటం ఉత్తమం.

# ఫ్రూట్ జ్యూస్ సోడా కంటే డేంజర్? వేసవిలో ఇవి తాగితే చావే!



సాధారణంగా మనకు ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే.. "ఏం తిన్నావు?" అని అడుగుతుంటారు. కానీ మనం ఏం తాగుతున్నామనేది కూడా అంతే ముఖ్యమని హెచ్చరిస్తున్నారు ప్రముఖ ఆయుర్దాయ నిపుణుడు డాక్టర్ వాసిలీ ఎలియోపౌలోస్. మనం రోజూ ఎంతో ఇష్టంగా తాగే కొన్ని పానీయాలు మన గుండెకు నిశ్శబ్దంగా హాని చేస్తున్నాయని, అవి రక్తంలో చక్కెరను పెంచడమే కాకుండా గుండెపోటుకు దారితీసే ప్రమాదం ఉందని ఆయన సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. మరీ ముఖ్యంగా వేసవిలో చల్లగా ఉండేందుకు మనం తీసుకునే ఈ డ్రింక్స్ మన పాలిట యమ పాశాలుగా అభివర్ణించారు. ఇంతకీ ఆ డ్రింక్ ఏంటి. అవి తాగితే మనం ఎందుకు ప్రమాదంలో పడతామో చుద్దాం. 1. ఫ్రూట్ జ్యూస్: ఫైబర్ లేని చక్కెర నీళ్లు! మనం పండ్ల రసాలను చాలా ఆరోగ్యకరమైనవి అనుకుంటాం. కానీ పండును నేరుగా తినకుండా రసంగా తాగినప్పుడు అందులోని పీచు పదార్థంపోతుంది. డాక్టర్ వాస్ ప్రకారం, ఇది కేవలం 'లిక్విడ్ షుగర్'. ఇది సోడా కంటే వేగంగా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. దీనివల్ల ప్యాంక్రియాస్‌పై ఒత్తిడి పెరిగి ఇన్సులిన్ ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది, ఇది గుండెకు అస్సలు మంచిది కాదు. 2. తీపి కాఫీలు: ఉదయాన్నే తాగే డెజర్ట్! కాఫీ తాగడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్న మాట వాస్తవమే. కానీ అందులో రకరకాల ఫ్లేవర్లు, చక్కెర కలిపితే అది కాఫీ కాదు, ఒక 'డెజర్ట్' (తీపి పదార్థం) లా మారిపోతుంది. ఒక పెద్ద కప్పు ఫ్లేవర్డ్ కాఫీలో దాదాపు 50 గ్రాముల చక్కెర ఉంటుంది. రోజూ ఉదయాన్నే ఇంత చక్కెరను శరీరానికి ఇవ్వడం అంటే గుండె జబ్బులను ఆహ్వానించడమే. ! 3. స్పోర్ట్స్ డ్రింక్స్: అథ్లెట్లకు తప్ప అందరికీ రిస్కే! చాలామంది టీవీ యాడ్స్ చూసి స్పోర్ట్స్ డ్రింక్స్ తాగేస్తుంటారు. మీరు రోజుకు రెండు మూడు గంటలు కఠినమైన వ్యాయామం చేసే అథ్లెట్ అయితే తప్ప, మీకు ఈ డ్రింక్స్ అవసరం లేదు. వీటిలో ఉండే కార్బోహైడ్రేట్లు, కృత్రిమ రంగులు మెటబాలిక్ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. వీటికి బదులు ఎలక్ట్రోలైట్స్ ఉన్న సాధారణ నీరు తాగడం ఉత్తమం. 4. ఆల్కహాల్: తక్కువ తాగినా తప్పదు! మద్యం ఏ మోతాదులో తీసుకున్నా అది శరీరంలో మంటను . రక్తపోటు పెరగడానికి, నిద్ర సరిగ్గా పట్టకపోవడానికి ఇది ప్రధాన కారణం. గుండె ఆరోగ్యం బాగుండాలంటే నెలకు కేవలం రెండు డ్రింక్స్‌కే పరిమితం అవ్వాలని డాక్టర్ వాసిలీ సూచిస్తున్నారు. 5. డైట్ సోడా: పేరుకే డైట్.. పనులు మాత్రం డేంజర్! చక్కెర లేదని డైట్ సోడాలు తాగే వారికి ఇదొక హెచ్చరిక. వీటిలోని కృత్రిమ స్వీటెనర్లు మన కడుపులోని మంచి బ్యాక్టీరియాను దెబ్బతీస్తాయి. ఇది ఇన్సులిన్ ప్రతిస్పందనను మార్చివేసి, దీర్ఘకాలంలో గుండె సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. మనం తాగే ఈ పానీయాల ప్రభావం ఒక్క రోజులో కనిపించకపోవచ్చు. కానీ కొన్ని ఏళ్ల పాటు ఇవి శరీరంలో పేరుకుపోయి గుండెను బలహీనపరుస్తాయి. అందుకే రుచికరమైన పానీయాల కంటే.. స్వచ్ఛమైన నీటికే ప్రాధాన్యత ఇవ్వడం మీ గుండెకు మీరు ఇచ్చే గొప్ప బహుమతి!

# టీలో చక్కెరకు బదులు ఇవి వాడి చూడండి: అస్సలు వదలరు



ఉదయం నిద్ర లేవగానే పరగడుపున టీ తాగే అలవాటు చాలామందికి ఉంటుంది. వేడి వేడి టీ కడుపులో పడ్డాకే మిగిలిన పనుల్లో నిమగ్నమవుతారు. అలాంటి వారు కొంచెం తమ అలవాట్లను మార్చుకోక తప్పదు. ఎందుకంటే- ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల ఆరోగ్యంపై కొన్ని దుష్ప్రభావాలు కలుగుతాయి కాబట్టి. ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల జీర్ణశక్తి బలహీనపడుతుంది. ఎసిడిటీ సమస్యకు దారి తీస్తుంది. శరీరంలో పోషకాల శోషణపై ప్రభావం చూపడం వంటి సమస్యలు తలెత్తుతాయి.పైగా టీలో చక్కెర కలుపుకోవడం సర్వసాధారణం. ఇందులో చక్కెర వినియోగాన్ని తగ్గించాలని సూచిస్తున్నారు నిపుణులు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ ప్రకారం అధిక చక్కెర ఊబకాయం, టైప్ 2 మధుమేహం, గుండె, కొవ్వు కాలేయ వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతుంది. ఇది దీర్ఘకాలిక మంట, దంత క్షయం వంటి ఇతర అనారోగ్యాలకు కూడా దారితీసే అవకాశం ఉంది.అధిక చక్కెర బరువు పెరగడానికి కారణమని చాలామందికి తెలుసు. ఆరోగ్య కారణాలతో టీ సేవించడాన్ని మానేయాల్సిన పనిలేదు. చక్కెర లేకుండానే రుచికరమైన, తీయని పానీయాలను సిద్ధం చేసుకోవచ్చు. సహజ పదార్థాలతో తీయగా చేయడం ఇప్పుడు ట్రెండ్. ఇప్పుడు వీటి గురించి తెలుసుకుందాం.

**ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం స్టైవియా..**

చక్కెరకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం స్టైవియా. ఇది మొక్కల ఆధారిత సహజ స్వీటెనర్. తీయగా ఉన్నా రక్తంలో చక్కెరను పెంచదు. ఆకు/పొడి/ద్రవ రూపాల్లో లభిస్తుంది. ప్రకారం ఈ జీరో-కేలరీల స్వీటెనర్ గ్లూకోజ్ నియంత్రణ, రక్తపోటును మెరుగుపరిచి, మధుమేహం నిర్వహణకు సురక్షితం.


**కొబ్బరి చక్కెర..**

కొబ్బరి నుండి తీసిన చక్కెర మరొక సహజ ప్రత్యామ్నాయం. దీని రుచి కొంత బెల్లాన్ని పోలి ఉంటుంది. టీకి ప్రత్యేకమైన సువాసనను తీసుకొస్తుంది ఇది. ఆరోగ్య స్పృహ ఉన్న వినియోగదారులలో ఇది బాగా ప్రాచుర్యం పొందుతోంది.

**మాంక్ ఫ్రూట్..**

మాంక్ ఫ్రూట్ ఇటీవల సామాజిక మాధ్యమాలలో బాగా ప్రాచుర్యం పొందుతోంది. చక్కెర కంటే తీయగా ఉన్నా శరీరంపై ప్రభావం తక్కువ. ఇది చక్కెర మాదిరిగానే రుచిని ఇస్తుంది. విదేశాల్లో దీని వినియోగం అధికం. మాంక్ ఫ్రూట్‌లో మొగ్రోసైడ్స్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇది ఆరోగ్యానికి ప్రయోజనకరం. దీనిని టీ, కాఫీ, బేకరీ వస్తువుల్లో చక్కెరకు బదులుగా వాడవచ్చు. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పెంచదని అధ్యయనాలు సూచిస్తున్నాయి.తేనె, చక్కెర లేకుండా టీని తీయగా చేయడానికి ప్రసిద్ధ, ఆరోగ్యకరమైన సహజ ప్రత్యామ్నాయం. ఇది ఏ పానీయానికైనా అద్భుతమైన స్వీటెనర్. ప్రయోజనాలు చెక్కుచెదరకుండా ఉండాలంటే, టీ కొద్దిగా చల్లబడిన తర్వాతే తేనె కలపాలి.ఇతర ప్రత్యామ్నాయాలు లేకపోతే, బెల్లంతో టీ చేసుకోవచ్చు. ఐరన్, మెగ్నీషియం, పొటాషియంతో సహా ఖనిజాలను కలిగి ఉంటుంది. బెల్లం జీర్ణక్రియను మెరుగుపరిచి, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పరిశోధనల ప్రకారం, ఇది రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పడిపోకుండా శక్తి స్థాయిలను స్థిరీకరిస్తుంది కానీ మితంగా వాడాలి. ఆయుర్వేదంలో పాత బెల్లం అధిక ఔషధ గుణాలు, మెరుగైన పోషక విలువలతో శ్రేష్ఠమైనదిగా భావిస్తారు.

# ఈ "చామదుంపల బిర్యానీ" ముందు నాన్ వెజ్ బిర్యానీలు కూడా తక్కువే !!



చామదుంపల బిర్యానీ అనేది సాంప్రదాయ బిర్యానీకి ఒక ప్రత్యేకమైన వెజిటేరియన్ ట్విస్ట్‌గా చెప్పుకోవచ్చు. సాధారణంగా చికెన్ లేదా మటన్‌తో చేసే బిర్యానీకి బదులుగా, చామదుంపలతో తయారు చేసే ఈ వంటకం రుచిలోనూ, సువాసనలోనూ ఏమాత్రం తగ్గదు. చామదుంపలకు ఉండే సాఫ్ట్ టెక్స్చర్, మసాలాల రుచి కలిసినప్పుడు ఈ బిర్యానీ మరింత టేస్టీగా మారుతుంది. ముఖ్యంగా వెజిటేరియన్ ఫుడ్ లవర్స్ కోసం ఇది ఒక బెస్ట్ ఆప్షన్. చామదుంపలు ఆరోగ్యపరంగా కూడా మంచి ప్రయోజనాలు కలిగిస్తాయి. వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణక్రియకు సహాయపడుతుంది. అలాగే శరీరానికి అవసరమైన ఎనర్జీని అందిస్తాయి. అందుకే ఈ బిర్యానీ రుచికరవే కాకుండా పోషకాహారంగా కూడా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ టేస్టీ టేస్టీ బిర్యానీ రెసిపీ మీకోసం ప్రత్యేకంగా..' కావాల్సిన పదార్థాలు.. బాస్మతి బియ్యం - 2 కప్పులు (30 నిమిషాలు నానబెట్టాలి) చామదుంపలు - 250-300 గ్రాములు (ఉడికించి, తొక్క తీసి ముక్కలు చేయాలి)' ఉల్లిపాయలు - 2 (సన్నగా తరగాలి) అల్లం-వెల్లుల్లి పేస్ట్ - 1 టేబుల్ స్పూన్ పెరుగు - 2 టేబుల్ స్పూన్లు . ఇలా చేస్తే టేస్ట్ నెక్స్ట్ లెవెల్..!" పచ్చిమిర్చి - 2 (చీల్చినవి) నిమ్మరసం - 1 టేబుల్ స్పూన్ పసుపు -ా బిబజూ కారం - 1-2 బిబజూ ధనియాల పొడి - 1 బిబజూ గరం మసాలా - 1 బిబజూ కొత్తిమీర, పుదీనా - తగినంత నూనె/నెయ్యి - అవసరానికి వేయించిన ఉల్లిపాయలు (బిరిస్తా) - గార్నిష్ కోసం బిర్యానీ ఆకు, లవంగాలు, యాలకులు, దాల్చినచెక్క, షాజీరా ంటలవతీబితిబవఎవనిబి తయారీ విధానం.. ఉడికించిన చామదుంప ముక్కలకు ఉప్పు, కారం, పసుపు వేసి బాగా కలపాలి. తర్వాత నూనెలో వేసి గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చే వరకు వేయించాలి. ఇలా వేయించడం వల్ల చామదుంపలు బయటకు క్రిస్పీగా, లోపల సాఫ్ట్‌గా ఉంటాయి. బాణలిలో నూనె లేదా నెయ్యి వేడి చేసి బిర్యానీ ఆకు, లవంగాలు, యాలకులు, దాల్చినచెక్క వేయాలి. ఆపై ఉల్లిపాయలు వేసి గోల్డెన్ కలర్ వచ్చే వరకు వేయించాలి. తర్వాత అల్లం-వెల్లుల్లి పేస్ట్, పచ్చిమిర్చి వేసి వేగించాలి. ఇందులో పెరుగు, పొడి మసాలాలు, కొద్దిగా నీళ్లు వేసి కలపాలి. చివరగా వేయించిన చామదుంపలు, కొత్తిమీర, పుదీనా వేసి మసాలా తయారు చేసుకోవాలి. నానబెట్టిన బాస్మతి బియ్యాన్ని ఉప్పు, కొద్దిగా నూనె వేసిన నీటిలో 70-80% వరకు మాత్రమే ఉడికించాలి. పూర్తిగా ఉడికిపోకుండా జాగ్రత్త పడాలి. తర్వాత నీళ్లు వడకట్టాలి. మందపాటి గిన్నెలో ముందుగా చామదుంప మసాలాను ఒక పొరగా వేయాలి. దాని మీద ఉడికించిన అన్నాన్ని మరో పొరగా వేయాలి. ఇప్పుడు పైన నెయ్యి చల్లాలి.. వేయించిన ఉల్లిపాయలు, కొత్తిమీర, పుదీనా, నిమ్మరసం ఇవి వేసి మూత పెట్టి తక్కువ మంటపై 10-15 నిమిషాలు దమ్ చేయాలి. అదనపు టిప్స్.. చామదుంపలు ఎక్కువగా ఉడికితే పేస్ట్ అవుతాయి - కాబట్టి సాఫ్ట్‌గా కానీ ఫర్మ్‌గా ఉండేలా ఉడికించాలి మరింత రుచికి కుంకుమపువ్వు పాలు (బజీటటతీనిని ఎతిశ్రీని) జోడించవచ్చు కాజూ, కిస్మిస్ వేయించి పైకి చల్లితే రిచ్ టేస్ట్ వస్తుంది స్పైసీగా కావాలంటే గరం మసాలా పరిమాణం పెంచుకోవచ్చు సర్వింగ్ సూచనలు.. వేడివేడిగా తయారైన చామదుంపల బిర్యానీని రైతా (పెరుగు పచ్చడి), సలాడ్, ఉల్లిపాయ నిమ్మ ముక్కలుతో సర్వ్ చేస్తే మరింత రుచిగా ఉంటుంది.

# వేసవిలో కూల్ డ్రింక్స్ తాగుతున్నారా - అయితే, ఇది తెలుసుకోవాల్సిందే...!!



ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగలకు తట్టుకోలేక జనం అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలోనే దాహాన్ని తీర్చుకోవడం సహా ఉపశమనం పొందేందుకు చాలామంది 'కూల్ డ్రింక్స్' వైపు మొగ్గు చూపుతుంటారు. వీటిని తీసుకోవటం ద్వారా తాత్కాలికంగా ఉపశమనం లభించినా.. పలు అనారోగ్య సమస్యలకు కారణం అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిలో ఉండే అధిక చక్కెర, కెఫీన్ వంటి పదార్థాలు అలవాటుగా మారే ప్రమాదం ఉంది. పరిశోధనల ప్రకారం, ఈ పానీయాలను తరచుగా తీసుకోవడం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. వేసవిలో రెగ్యులర్ గా కూల్ డ్రింక్స్ తో వచ్చే ప్రమాదాల పై నిపుణులు కీలక సూచనలు చేస్తున్నారు. కూల్ డ్రింక్స్ లో పోషక విలువలు చాలా తక్కువగా ఉంటాయి. ఇవి కేవలం ఎంప్టీ కాలరీలు మాత్రమే ఇస్తాయి. ఫలితంగా, శరీరానికి అవసరమైన పోషకాలు అందకుండా అదనపు కాలరీలు చేరి మేలు చేయని ఆహార అలవాట్లకు దారితీస్తాయి. సాఫ్ట్ డ్రింక్స్‌లో కెఫీన్ అధికంగా ఉంటుంది. కెఫీన్ అధికంగా ఉండే సాఫ్ట్ డ్రింక్స్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండె వేగం పెరగడం, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలు తలెత్తవచ్చు. ముఖ్యంగా రాత్రి సమయంలో వీటిని తీసుకోవడం నిద్ర నాణ్యతను దెబ్బతీస్తుందని వైద్యులు చెబుతున్నారు. వేసవిలో వీటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ సమస్య కూడా రావచ్చు. కెఫీన్, చక్కెర మూత్ర విసర్జనను పెంచి శరీరంలో నీటి శాతం తగ్గించే అవకాశం ఉంది. ఇక గుండె ఆరోగ్యంపై కూడా వీటి ప్రభావం ఉంటుంది. రక్తపోటు, ట్రైగ్లిజరైడ్స్ పెరగడం వంటి సమస్యలు కూడా వస్తాయని చెబుతున్నారు అధికంగా సాఫ్ట్ డ్రింక్స్ తీసుకోవడం కిడ్నీలపై ఒత్తిడిని పెంచుతుంది. దీంతో, కనుక వేసవిలో సాఫ్ట్ డ్రింక్స్ ను తీసుకోకపో వడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఇక సాఫ్ట్ డ్రింక్స్‌కు బదులుగా ఆరోగ్యకరమైన పానీయాలను ఎంచుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణ నీరు ఉత్తమమైన ఎంపిక. దీనిలో నిమ్మకాయ, పండ్ల ముక్కలు కలిపి రుచిని పెంచుకోవచ్చు.హెర్బల్ టీలు చల్లగా తీసుకుంటే రిఫ్రెషింగ్‌గా ఉండటంతో పాటు కాలరీ లు ఉండవు. కొబ్బరి నీరు సహజ ఎలక్ట్రోలైట్స్‌తో శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. గ్యాస్ కావాలనుకు నే వారికి షుగర్ లేకుండా ఉన్న స్పార్క్లింగ్ వాటర్ మంచి ఎంపిక అని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే అనేక భారతీయ సంప్రదాయ పానీయాలు కూడా మంచి ప్రత్యామ్నాయాలు. పండ్లు, కూర గాయలతో తయారు చేసే స్మూతీలు పోషకాలు అందించడంతో పాటు తృప్తిని ఇస్తాయి. వేసవిలో దాహం తీర్చుకోవడానికి సాఫ్ట్ డ్రింక్స్ తాగడం సాధారణమే అయినప్పటికీ, వాటి అధిక వినియోగం ఆరోగ్యానికి హానికరం. అందువల్ల ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం ద్వారా శరీరాన్ని చల్లగా ఉంచుకోవడంతో పాటు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చునని నిపుణులు సూచిస్తున్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

## ముఖ్యమంత్రిపై అభ్యంతరకర వ్యాఖ్యలు.. చిక్కుల్లో పాక్ క్రికెటర్



స్పోర్ట్స్ డెస్క్: పాకిస్థాన్ క్రికెట్ బోర్డు, వారి ఆటగాళ్లు తరచూ ఏదో ఒక అంశంతో వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా పాక్‌లోని పంజాబ్ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ఓ పాక్ క్రికెటర్‌ను చిక్కుల్లో నెట్టాయి. అంతేకాక పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (ఖఅః) సదరు ఆటగాడికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇంతకీ ఆ ప్లేయర్ ఎవరు, ఆయన చేసిన కామెంట్స్ ఏమిటి ఇప్పుడు తెలుసుకుందాం..పాకిస్థాన్ సూపర్ లీగ్ (ఖూఒ) గురువారం(మార్చి 26) ప్రారంభమైన సంగతి తెలిసిందే. లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో జరిగిన ఆరంభ మ్యాచ్ వీక్షించాల్సిందిగా పంజాబ్ సీఎం మరియం నవాజ్‌ను పీసీబీ ఆహ్వానించింది. ఈ క్రమంలో పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నక్వీ లాహోర్ ఖలందర్స్, హైదరాబాద్ కింగ్స్‌మన్ జట్ల ఫ్రాంఛైజీ యజమానులకు మరియంను పరిచయం చేశాడు. ఆ తర్వాత ఇరుజట్ల ఆటగాళ్లతో కూడా సీఎం మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమెకు అత్యంత గౌరవం ఇవ్వడంపై పాకిస్థాన్ స్టార్ పేసర్ నసీం షా అసహనం వ్యక్తం చేశాడు. 'లార్డ్స్ (ఇంగ్లండ్ మైదానం)లో రాణిలా.. ఇక్కడ ఈమెను ఎందుకు అంత గొప్పగా చూస్తున్నారు? ఎందుకింత హడావుడి?' అని నసీం షా ఎక్స్ వేదికగా రాసుకొచ్చాడు. దీంతో వివాదం చెలరేగడమే కాకుండా అతడిని చిక్కుల్లో నెట్టింది. అతడికి పీసీపీ సైతం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో దిద్దుబాటు చర్యలకు దిగిన నసీం షా.. తన సోషల్ మీడియా అకౌంట్ హ్యాక్ అయిందని సమర్థించుకున్నాడు. తాను ఎవరినీ ఉద్దేశించి ఎలాంటి వ్యాఖ్యలూ చేయలేదని స్పష్టం చేశాడు. కాగా పీఎస్ఎల్‌లో నసీం షా రావల్పిండి పిండిజ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అలానే నసీం పాకిస్థా?న్ తరపున ఇప్పటి వరకు 20 టెస్టులు, 34 వన్డేలు, 37 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ పేసర్ ఖాతాలో 60 టెస్టు వికెట్లు, 60 వన్డే వికెట్లు, 32 టీ20 వికెట్లు ఉన్నాయి.

## ఐపీఎల్ 2026: అరుదైన రికార్డు కోసం సిద్ధమైన ఇషాన్ కిషన్..



స్పోర్ట్స్ డెస్క్: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 ప్రారంభం మ్యాచ్‌లో భాగంగా ఇవాళ(శనివారం) చిన్నస్వామి స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ లేకుండానే ఈ కొత్త సీజన్‌ను ఎస్ఆర్‌హెచ్ ప్రారంభించనుంది. కమిన్స్ స్థానంలో యువ వికెట్ కీపర్, బ్యాటర్ ఇషాన్ కిషన్ నాయకత్వం వహించనున్నాడు. ఇవాళ ఆర్సీబీతో జరగబోయే మ్యాచ్ ఇషాన్ కిషన్‌కు ఒక చారిత్రాత్మక మైలురాయి కానుంది. అంతేకాక ఐపీఎల్ చరిత్రలోనే తొలి భారతీయుడిగా రికార్డు సృష్టించనున్నాడు. మరి.. ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం..ఇప్పటి వరకు సన్‌రైజర్స్ హైదరాబాద్ కు చాలా మంది భారత ప్లేయర్లు కెప్టెన్లుగా చేశారు. గతంలో శిఖర్ ధావన్ , మనీష్ పాండే, భువనేశ్వర్ కుమార్ వంటి ఇతర ఇండియన్ ప్లేయర్లు ఎస్ఆర్‌హెచ్‌కు నాయకత్వం వహించారు. ఇవాల్టి మ్యాచ్‌తో సన్ రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన తొలి భారత కెప్టెన్‌గా మాత్రం ఇషాన్ కిషన్ నిలవనున్నాడు. 27 ఏళ్ల 253 రోజుల వయస్సులో ఎస్ఆర్‌హెచ్‌కు ఇషాన్ కెప్టెన్ అయ్యాడు. అయితే ఎస్ఆర్‌హెచ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన అతి పిన్నవయస్కుడిగా రికార్డు మాత్రం న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ పేరిట ఉంది. అతడు 2018 సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ సమయంలో విలియమ్సన్ వయసు 27 ఏళ్ల 244 రోజులు.అతడి తర్వాత ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచైజీకి నాయకత్వం వహించిన రెండవ అత్యంత పిన్న వయస్కుడైన కెప్టెన్‌గా ఇషాన్ నిలవనున్నాడు. ఎస్ఆర్‌హెచ్‌కు నాయకత్వం వహించిన అత్యంత పిన్న వయస్కుడైన తొలి భారత కెప్టెన్‌గా మాత్రం ఇషాన్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకోనున్నాడు. మరోవైపు కిషన్‌ను తాత్కాలిక కెప్టెన్‌గా నియమించాలన్న జట్టు నిర్ణయంపై ప్రధాన కోచ్ డేనియల్ వెట్టోరి విశ్వాసం వ్యక్తం చేశారు. అతను ఆత్మవిశ్వాసం గల ఆటగాడిగా, ఇప్పటికే అతను వేరే టోర్నీల్లో కెప్టెన్‌గా తనను తాను నిరూపించుకున్నందున, అతనికి ఆ బాధ్యతను అప్పగించడంలో యాజమాన్యానికి పెద్దగా సంకోచం లేదని ఆయన పేర్కొన్నారు.

## కొన్ని గంటల్లో తొలి మ్యాచ్ ప్రారంభం.. అభిమానులకు గుడ్‌న్యూస్

స్పోర్ట్స్ డెస్క్: క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఐపీఎల్(ఎఖఒ) 2026 సీజన్ మరికొన్ని గంటల్లో ప్రారంభం కానుంది. ఇవాళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్ రైజర్స్ హైదరాబాద్(రాఖీఊ ఖూ ఖీఅః) మధ్య జరిగే తొలి మ్యాచ్‌తో ఈ సీజన్ తెరలేవనుంది. తొలి మ్యాచ్ ఎస్ఆర్‌హెచ్ కావడంతో భారీ స్కోర్ ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈసారి వరుణుడు కూడా ఐపీఎల్ మ్యాచ్‌లపై ప్రభావం చూపించే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో ఐపీఎల్



అభిమానులకు ఓ గుడ్ న్యూస్ వచ్చింది. మరి.. ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం...ఇటీవల దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురుసున్నాయి. నిన్న(శుక్రవారం) రాత్రి హైదరాబాద్‌లో వాన దంచికొట్టింది. ఈక్రమంలో తొలి మ్యాచ్ జరిగే బెంగళూరు కూడా వర్షం పడుతుందేమోనని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. అయితే మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగే అవకాశం లేదని బెంగళూరు వాతావరణ శాఖ పేర్కొంది. బెంగళూరులో తేలికపాటి వర్షం కూడా కురిసే అవకాశం లేదని వాతావరణ శాఖ తెలిపింది.ఆకాశం నిర్మలంగా ఉంటుందని, గాలిలో తేమ ఎక్కువ ఉంటుందని వెల్లడించింది. ఇది అభిమానులకు గుడ్‌న్యూస్ అని చెప్పొచ్చు. మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ గెలిచిన జట్టు మొదట బ్యాటింగ్‌కు మొగ్గు చూపే అవకాశముందని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చిన్నస్వామి స్టేడియంలో బౌండరీల దూరం తక్కువగా ఉండడంతో పరుగుల వరద పారడం ఖాయంగా కనిపిస్తోంది. 2025లో ఛాంపియన్‌గా నిలిచిన ఆర్సీబీ తమ 17 ఏళ్ల నిరీక్షణకు తెరదించింది. మరోసారి కప్‌ను ముద్దాడాలనే పట్టుదలతో ఉంది.


**ఇరు జట్లు**

**ఆర్సీబీ:**

రజత్ పాటిదార్ (కెప్టెన్), విరాట్ కోహ్లి , దేవదత్ పడిక్కల్, ఫిల్ సాల్ట్, జితేశ్ శర్మ, కృనాల్ పాండ్య , స్వప్నిల్ సింగ్, టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, జాకబ్ బెథెల్, జోష్ హేజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్, రసీ షర్మా దయాల్, భువనేశ్వర్ కుమార్, వెంకటేశ్ అయ్యర్, జాకబ్ డఫీ, సాత్విక్ దేశ్వాల్, మంగేశ్ యాదవ్, జోర్డాన్ కాక్స్, విక్కీ ఓస్త్వాల్, విహాన్ మల్హోత్రా, కనిష్క్ చౌహాన్,యశ్ దయాల్

**ఎస్ఆర్‌హెచ్:** ఇషాన్ కిషన్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, అనికేత్ వర్మ, పాట్ కమిన్స్, నితీష్ కుమార్ రెడ్డి, ఆర్. స్మరన్, హెన్రిచ్ క్లాసెన్, హర్ష్ దూబే, కమిందు మెండిస్, బ్రైడన్ కార్సే, జయదేవ్ ఉనద్కత్ , శివన్ కుమార్ అన్షుత్, ఎషన్ కుమార్ అన్షుత్, ఎషాన్ మలింగస్ సాకిబ్ హుస్సేన్, ఓంకార్ తర్మలే, అమిత్ కుమార్, ప్రఫుల్ హింగే, క్రైన్స్ ఫులేట్రా, లియామ్ లివింగ్‌స్టోన్, శివమ్ మావి, జాక్ ఎడ్వర్డ్స్

## గంభీర్ పేరుతో ఉన్న ఏఐ వీడియోలు 36 గంటల్లో తొలగించాలి: ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు




టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఢిల్లీ హైకోర్టు ఊరట లభించింది. తన పేరును వాడుకుంటూ ఏఐ జనరేటెడ్ వీడియోలు తీశారని గంభీర్ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. శనివారం ఢిల్లీ హైకోర్టు ఈ అంశంపై విచారణ జరిపి కీలక తీర్పు వెలువరించింది. గంభీర్ పేరు, ఫొటో, వాయిస్ లేదా ఏఐ జనరేటెడ్‌తో కూడిన వీడియోలను 36 గంటల్లో తొలగించాలని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను కోర్టు ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ జ్యోతి సింగ్ ధర్మాసనం తీర్పునిచ్చింది.గంభీర్ తరఫున న్యాయవాదులు పలు సోషల్ మీడియా ఖాతాలను కోర్టు ముందుంచారు. ఆన్‌లైన్ అతడి గుర్తింపును దుర్వినియోగం చేసినట్లు వాదనలు వినిపించారు. దీంతో ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, అమెజాన్, ఫ్లిప్ కార్ట్‌తో పాటు ఇతర సోషల్ మీడియా ఖాతాల్లోని కంటెంట్‌ను 36 గంటల్లో తొలగించాలని కోర్టు స్పష్టం చేసింది. మున్ముందు ఇలాంటి అవాంఛిత కంటెంట్ ఆయా ఖాతాల్లో రాకుండా చూడాలని హెచ్చరించింది. ఉల్లంఘనకు పాల్పడిన బాధ్యుల వివరాలను వెల్లడించాలని ఆదేశించింది. భారత క్రికెట్‌కు ప్రధాన కోచ్‌గా ఉన్న గంభీర్ తన వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదించే హక్కును కాలరాయడం తగదని హైకోర్టు పేర్కొంది.

## పీఎస్ఎల్2026: పాకిస్థాన్‌కు మరో ఘోర అవమానం!




స్పోర్ట్స్ డెస్క్: పాకిస్థాన్ సూపర్ లీగ్ (ఖూఒ)2026లో చిత్రవిచిత్ర ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. మార్చి26న ఈ లీగ్ ప్రారంభం కాగా.. అంతకంటే ముందు అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇప్పటికే పలువురు విదేశీ ప్లేయర్లు పీఎస్ఎల్‌ను వీడి.. ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. దీన్ని పాక్ అవమానంగా ఫీలై.. పీఎస్ఎల్‌ను వీడిన ప్లేయర్లపై చర్యలు తీసుకుంటామని బెదిరింపులకు దిగింది. ఇదే సమయంలో పాక్‌కు మరో ఘోర అవమానం జరిగినట్లు తెలుస్తోంది. మరి.. ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం..ఏమాత్రం అవకాశం దొరికినా పీఎస్ఎల్‌ను వీడి.. ఐపీఎల్‌లో చేరడానికి చాలా మంది విదేశీయ ఆటగాళ్లు వెనుకాడటం లేదు. జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబానీ పీఎస్ఎల్‌ను వీడి ఐపీఎల్‌లో కేకేఆర్ జట్టులో చేరగా.. శ్రీలంక కెప్టెన్ దాసున్ షనక సైతం ఇదే బాటలో నడిచాడు. తాజాగా ఈ జాబితాలో కామెంటేటర్లు కూడా చేరినట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ నిక్ నైట్ తొలుత పీఎస్ఎల్ కామెంట్రీ ప్యానెల్‌లో ఉన్నాడు. తాజాగా అతడి పేరు ఐపీఎల్ 2026 కామెంట్రీ ప్యానెల్‌లో కనిపిస్తుంది. దీంతో ఇప్పుడు కామెంటేటర్లు కూడా పీఎస్ఎల్ వీడి ఐపీఎల్‌తో జట్టు కడుతున్నారని క్రీడా నిపుణులు అంటున్నారు. స్టార్ స్పోర్ట్స్ ఐపీఎల్ కామెంట్రీ ప్యానెల్‌లో భారత దిగ్గజాలు సునీల్ గావస్కర్, రవిశాస్త్రి, వీరేంద్ర సెహ్వాగ్, అనిల్ కుంబ్లే, రవిచంద్రన్ అశ్విన్ తదితరులతో కలిసి నిక్ నైట్(ఔతిఇఎ ఐనితిణష్ట్రబి) సందడి చేయనున్నాడు.ఇక పీఎస్ఎల్‌ను వీడిన జింబాబ్వే పేసర్ ముజరబానీ కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో, శ్రీలంక ఆటగాడు షనక రాజస్తాన్ రాయల్స్ జట్టులో చేరారు. అలానే ఆస్ట్రేలియా పేసర్ స్పెన్సర్ జాన్సన్ నాథన్ ఎల్లిస్ స్థానంలో సీఎస్‌కేలోకి వచ్చాడు. ఓవైపు పశ్చిమాసియా యుద్ధ ప్రభావం వల్ల స్టేడియంలో ప్రేక్షకులు లేకుండానే మ్యాచ్‌లే నిర్వహిస్తున్న పీసీబీకి.. ఆటగాళ్లు, కామెంటేటర్లు అర్ధాంతరంగా వెళ్లిపోవడం తలనొప్పిగా మారింది. ఇలా పాకిస్థాన్‌కు దెబ్బ మీద దెబ్బలు తగులుతున్నాయని క్రీడా పండితులు అభిప్రాయపడుతున్నారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రేక్షకులు లేకుండానే పీఎస్ఎల్ మ్యాచ్‌లు జరుగుతోన్న సంగతి తెలిసిందే.


## ఐపీఎల్ 2026: చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు బిగ్ షాక్

స్పోర్ట్స్ డెస్క్: టీమిండియా మాజీ కెప్టెన్, మిస్టర్ కూల్ ఎంఎస్ ధోని అభిమానులకు చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం షాకింగ్ న్యూస్ చెప్పింది. సీఎస్కే జట్టు ఐదుసార్లు ఐపీఎల్ టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన ధోని ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభ మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా సీఎస్కే వెల్లడించింది. ధోనీ ప్రస్తుతం పిక్క కండరాల గాయంతో బాధపడుతున్నాడని తెలిపింది.'పిక్క గాయం కారణంగా ధోని ప్రస్తుతం ప్రస్తుతం రీహాలిటేషన్ సెంటర్ లో చికిత్స తీసుకుంటున్నాడు. రెండు వారాల పాటు టాటా ఐపీఎల్ 19వ సీజన్‌కు దూరమయ్యే అవకాశం ఉంది. త్వరగా కోలుకోండి తలా' అని ఆకాంక్షిస్తూ ఎక్స్ వేదికగా సీఎస్కే( ఊాఐ నివలిబ) ట్వీట్ చేసింది. ధోని దూరం కావడంతో ఈ సీజన్ ఆరంభంలోనే చెన్నై జట్టు పెద్ద పరీక్షను ఎదుర్కొనాల్సి వస్తోంది. జట్టు యాజమాన్యం విడుదల చేసిన అధికారిక ప్రకటనతో ఈ వార్త ఒక్కసారిగా క్రికెట్ అభిమానుల్లో హాట్ టాపిక్‌గా మారింది.మార్చి30 ( సోమవారం) రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్‌తో సీఎస్‌కే ఈ సీజన్‌ను ప్రారంభించనుంది. ధోని ఆడకపోయినప్పటికీ సీఎస్కేకు పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చని క్రీడా విశ్లేషకులు అభిప్రాయాపడుతున్నారు. గత రెండు, మూడు సీజన్లుగా ధోని జట్టులో మెంటర్ పాత్ర పోషిస్తూ వస్తున్నాడు. బ్యాటింగ్‌లో ఎక్కువగా లోయర్ ఆర్డర్‌లోనే వస్తున్న ధోని ఫీల్డింగ్‌లో మాత్రం తన మాస్టర్‌మైండ్‌కు పని చెబుతున్నాడు.ధోనీ లేని ఈ రెండు వారాల సమయంలో భారత ఓపెనర్ సంజు శాంసన్‌కు వికెట్ కీపింగ్ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. గత డిసెంబర్‌లో జరిగిన ఐపీఎల్ 2026 వేలానికి ముందు సీఎస్కే.. రవీంద్ర జడేజా, సామ్ కరన్‌లను రాజస్థాన్ రాయల్స్‌కు ఇచ్చి.. రూ. 18 కోట్లకు శాంసన్‌ను కొనుగోలు చేసుకుంది. 2020 ఆగస్టులో అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్మెంట్ ప్రకటించినప్పటి నుంచి ధోని కేవలం ఐపీఎల్‌లోనే ఆడుతున్నాడు. గత సీజన్‌లో ధోని సీఎస్కే తరఫున మొత్తం 14 మ్యాచ్‌లలో ఆడి, 135.17 స్ట్రైక్ రేట్‌తో 24.50 సగటుతో 196 పరుగులు సాధించాడు.






# పెద్ది టీజర్ విడుదల చేసిన చిత్రబృందం




రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'పెద్ది'. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'పెద్ది అంటే బంతితో బ్యాటుకు ఎదురెళ్లే ఆట కాదురా.. పాణంతో సావుకు ఎదురెళ్లే ఆట' అనే డైలాగు.. 'ఆటే నా పొగరు' అని హీరో చెప్పడం ఆకట్టుకుంటోంది . చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తోన్న ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు 'పెద్ది' టీమ్ స్పెషల్ ట్రీట్ అందించింది. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ భారీ రూరల్ స్పోర్ట్స్ డ్రామా నుంచి మార్చి 27న సరికొత్త టీజర్ విడుదలై సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే విడుదలైన మొదటి టీజర్‌లో చరణ్ క్రికెట్ ప్లేయర్‌గా కనిపించి ఆకట్టుకోగా, తాజా టీజర్‌లో మాత్రం పూర్తిగా భిన్నమైన మాస్ అవతార్‌లో దర్శనమిచ్చాడు. కుస్తీ పోటీలలో పాల్గొనే శక్తివంతమైన యోధుడిగా ఆయన కనిపించిన తీరు అభిమానులను ఉ ద్రూతలూగిస్తోంది. భారీ దేహదారుఢ్యం, కఠినమైన చూపులు, రఫ్ లుక్ అన్నీ చరణ్ పాత్రను మరింత పవర్‌ఫుల్‌గా చూపిస్తున్నాయి. ఈ టీజర్ ద్వారా సినిమా నేపథ్యం, కథా గురించి కొంత క్లారిటీ వచ్చింది. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో స్థానిక క్రీడలు, ముఖ్యంగా కుస్తీ పోటీలు కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తోంది. చరణ్ ఫిజిక్, బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌లో ఆమె పాత్ర కూడా ఆసక్తికరంగా ఉండబోతుందని సమాచారం. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, 'పెద్ది' సినిమా భారీ స్థాయిలో రూపొందుతోంది. కథ, టేకింగ్, మ్యూజిక్, యాక్షన్ అన్ని విభాగాల్లో ఈ చిత్రం కొత్త ప్రమాణాలు సృష్టించే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.ఇప్పటికే టీజర్‌తోనే భారీ బజ్ క్రియేట్ చేసిన 'పెద్ది', విడుదల తర్వాత బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాల్సి ఉంది.



# ఇప్పట్లో పెళ్లి ఆలోచన లేదు

## నిర్మొహమాటంగా చెప్పి సాయిపల్లవి




దక్షిణాది సినీ పరిశ్రమలో సహజ నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న స్టార్ హీరోయిన్ సాయి పల్లవి మరోసారి వార్తల్లో నిలిచారు. డ్యాన్స్ షోల నుంచి సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టి, తన టాలెంట్‌తో టాప్ హీరోయిన్‌గా ఎదిగిన ఆమె ప్రయాణం నిజంగా స్ఫూర్తిదాయకం. చిన్నప్పటి నుంచే నాట్యం, నటనపై ఆసక్తి ఉన్నప్పటికీ చదువును ప్రాధాన్యంగా తీసుకుని మెడికల్ డిగ్రీ పూర్తి చేసిన సాయి పల్లవి, ప్రేమమ్ సినిమాలో 'మలర్ టీచర్' పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఫిదా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరై, తన సహజ నటన, తెలంగాణ యాసతో కుర్రకారును మెస్మరైజ్ చేసింది. దీంతో ఆమెకు 'లేడీ పవర్ స్టార్' అనే ట్యాగ్ కూడా వచ్చింది. ప్రస్తుతం ఆమె కెరీర్ పీక్‌లో ఉంది. బాలీవుడ్‌లో జునైద్ ఖాన్ తో కలిసి ఓ సినిమాతో ఎంట్రీ ఇస్తుండగా, ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ రామాయణం లో సీత పాత్ర పోషించడం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే తమిళంలో ధనుష్ సరసన కూడా ఓ భారీ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. ఇదిలా ఉంటే, ఇటీవల ఆమె పెళ్లిపై వస్తున్న రూమర్లకు తానే స్వయంగా ఫుల్‌స్టాప్ పెట్టింది. ఒక కార్యక్రమంలో మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ సాయి పల్లవి స్పష్టంగా తన అభిప్రాయం వెల్లడించింది. 'ప్రస్తుతం నా పూర్తి దృష్టి కెరీర్‌పైనే ఉంది. పెళ్లి గురించి ఇప్పట్లో ఎలాంటి ఆలోచన లేదు. నేను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నాను అని చెప్పి అందరికీ క్లారిటీ ఇచ్చింది. ఆమె పెళ్లి విషయంపై సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఫ్యాన్స్ ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తుంటే, మరికొందరు మాత్రం ఆమె పెళ్లి వార్త కోసం ఎదురుచూస్తున్నారు.

# రామ్‌చరణ్‌కు పవన్ బర్త్‌డే విషెష్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేనాని, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. చరణ్ వ్యక్తిత్వం, కృషి, విలువలను ప్రశంసిస్తూ పవన్ రాసిన సందేశం అభిమానులను ఎంతో ఆకట్టుకుంది. నటన పట్ల అంకితభావంతో ప్రతి సినిమాను ఎంతో కష్టపడి పూర్తి చేసే చరణ్ నిబద్ధతను పవన్ ప్రత్యేకంగా కొనియాడారు. వృత్తి పరంగానే కాకుండా, వ్యక్తిగత జీవితంలోనూ చరణ్ ఉన్నతమైన విలువలను పాటిస్తాడని ఆయన పేర్కొన్నారు. కుటుంబ బంధాలకు ఇచ్చే ప్రాధాన్యత, పెద్దల పట్ల గౌరవం, తోటి నటులు మరియు సాంకేతిక నిపుణుల పట్ల చూపించే మర్యాద చరణ్‌ను ప్రత్యేక వ్యక్తిగా నిలబెడతాయని పవన్ అభిప్రాయపడ్డారు.ముఖ్యంగా చరణ్‌లోని ఆధ్యాత్మికత, దైవభక్తి ఆయనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చరణ్ మరెన్నో విజయాలు సాధించాలని, ఆయుష్షు, ఆరోగ్యం, ఆనందంతో



# పవన్ తనయుడితో రామ్‌చరణ్

## బర్త్‌డే విషెస్ చెబుతూ అన్నాలెజ్నెవా పోస్ట్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నేడు తన పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా అభిమానులు, సినీ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తుండగా, సోషల్ మీడియా అంతా చరణ్ బర్త్‌డే పోస్టులతో నిండిపోయింది. ముఖ్యంగా మెగా ఫ్యామిలీ సభ్యులు షేర్ చేసిన ప్రత్యేక ఫోటోలు, సందేశాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం చరణ్ దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న 'పెద్ది' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఇటీవల షూటింగ్ సమయంలో గాయపడినప్పటికీ, త్వరగా కోలుకుని మళ్లీ సెట్స్‌లోకి వచ్చి అభిమానులను కలవడం ఫ్యాన్స్‌కు రిలీఫ్ ఇచ్చింది. ఈ బర్త్‌డే సందర్భంగా ఒక అన్‌సీన్ ఫోటో సోషల్ మీడియాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజ్నెవా తన కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ తో కలిసి చరణ్ ఉన్న ఒక క్యూట్ ఫోటోను షేర్ చేస్తూ బర్త్‌డే విషెస్ తెలిపారు. 'మార్క్ మరియు మా కుటుంబం తరపున చరణ్ అన్నకు హ్యాపీ బర్త్‌డే' అంటూ ఆమె చేసిన పోస్ట్ అభిమానులను ఆకట్టుకుంది. ఆ ఫోటోలో చరణ్ పక్కన కూర్చుని మార్క్ ఫోన్ చూస్తుండగా, చరణ్ ఎంతో ప్రేమగా అతన్ని గమనిస్తున్న తీరు నెటిజన్లను ఫిదా చేసింది. సాధారణంగా పవన్ కళ్యాణ్ కుటుంబానికి సంబంధించిన ఫోటోలు చాలా అరుదుగా బయటకు వస్తుంటాయి. అలాంటిది ఈ సందర్భంలో బయటకు రావడంతో మెగా ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

# భక్తి, భావోద్వేగాల మేళవింపుగా ఇరుముడి

భక్తి, బంధాలు, భావోద్వేగాలతోపాటు... రవితేజ శైలి మాస్ అంశాల మేళవింపుతోనూ రూపొందుతున్న చిత్రమే 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రియ భవానీ శంకర్ కథానాయిక. బేబి నక్షత్ర, సాయికుమార్




ముఖ్య పాత్రల్ని పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే యాభై శాతం చిత్రీకరణని పూర్తి చేసుకుందీ చిత్రం. ప్రస్తుతం హైదరాబాద్‌లో యాక్షన్ సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. స్టంట్ కొరియోగ్రాఫర్లు అనల్ అరసు, రియల్ సతీశ్ నేతృత్వంలో విభిన్నమైన పోరాట ఘట్టాల్ని తెరకెక్కిస్తున్నారు. శ్రీరామనవమిని పురస్కరించుకుని చిత్రబృందం ఓ ప్రత్యేకమైన పోస్టర్‌ని విడుదల చేసింది. తండ్రీకూతుళ్లుగా నటిస్తున్న రవితేజ, బేబి నక్షత్ర ఆ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. అద్భుతమైన కథ, కాన్సెప్ట్‌తో కూడిన చిత్రమిది. అయ్యప్ప మాల నేపథ్యం, అందమైన కుటుంబం, భావోద్వేగాలతోపాటు యాక్షన్ కూడా ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తండ్రీ కూతుళ్ల బంధం ఈ సినిమాకి కీలకం. రవితేజ ఇప్పటివరకూ పోషించిన పాత్రలతో పోలిస్తే ఇందులో మరింత ప్రత్యేకమైన పాత్రలో కనిపిస్తార'ని సినీ వర్గాలు చెప్పాయి. అజయ్ ఘోష్, రమేశ్ ఇందిర, శ్వాసిక, మీసాల లక్ష్మణ్, రాజ్‌కుమార్ సరిరెడ్డి, రమణ భార్గవ్, కిశోర్ కంచరపాలెం, కార్తీక్ అడుసుమిల్లి, మహేశ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్, ఛాయాగ్రహణం: విష్ణు శర్మ, ప్రొడక్షన్ డిజైన్: సాహి సురేశ్, కూర్పు: ప్రవీణ్ పూడి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**